వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 19 ఆగస్టు 2023

## ఆర్‌జేడీ, డీఈవోపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రవీణ్ ప్రకాష్



పెండ్లిమర్రి, ఆగస్టు 18, ప్రభాతవార్త:

మండలంలోని పెండ్లిమర్రి కస్తూర్బా పాఠశాల, పెండ్లిమర్రి సచివాలయాన్ని శుక్రవారం విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ తనిఖీ చేశారు. అలాగే కస్తూర్బా పాఠశాల వంటశాలను పరిశీలించి విద్యార్థుల పుస్తకాలను పరిశీలించి వారితో మాట్లాడారు. పెండ్లిమర్రి సచివాలయంలో వాలంటీర్ల పనితీరు సరిగా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఈవో రాఘవరెడ్డి, ఆర్జేడీ కృష్ణారెడ్డిలను విద్యార్థుల డేటా సరిగా లేదని ఒక స్కూలు డేటా మరో స్కూలుకు రావడం కారణాలతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు జిల్లాలో ఇవన్నీ చూసుకోవాలి కదా ఏం చేస్తున్నారని మండిపడ్డారు. ఎస్ఎస్‌పీవో అంబవరం ప్రభాకర్‌రెడ్డి, ఎంఈవో సుజాత, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తపల్లి 13వ వార్డు ఉప ఎన్నికలకు భారీ బందోబస్తు



ప్రొద్దుటూరు, ఆగస్టు 18 ప్రభాతవార్త :

నేడు జరగనున్న ప్రొద్దుటూరు మండలంలోని కొత్తపల్లి పంచాయతీ 13వ వార్డు ఎన్నిక ప్రతిష్టాత్మకం కానుంది. ఇటీవల 13 వార్డు సభ్యుడు మురళీధర్ రెడ్డి మరణించడంతో ఖాళీ అయిన వార్డు సభ్యుని భర్తీ కోసం అధికారులు ఉప ఎన్నిక ఏర్పాటు చేశారు. ఈ వార్డు ఎన్నికల్లో 6 మంది సభ్యులు పోటీ పడగా ప్రధానంగా వైసిపి వర్సెస్ వైసీపీ మధ్య పోటీ నెలకొంది. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి బలపరిచిన పేరం బ్రహ్మానంద రెడ్డి కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి స్వయంగా తనయుడు కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డిని పోటీలో నిలపడంతో ఇరువురి మద్యే ప్రధాన పోటీ జరగనుండడంతో పట్టణంలో ఆసక్తి నెలకొంది. ఈ ఎన్నికల్లో పోటీ రసవత్తరంగా జరుగుతున్న నేపథ్యంలో గెలుపోటములపై నియోజకవర్గంలో పందేలు కాస్తున్నట్లు సమాచారం. ఈ ఎన్నికను సజావుగా నిర్వహించేందుకు ఏఎస్పి ప్రేరణకుమార్ ఆధ్వర్యంలో పట్టణ సిఐలు, ఎస్సైలు,పోలీసులు 13వ వార్డులోని మత్సకాలనీ నందు రూట్ మార్చ్ నిర్వహించి పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేశారు.

## రెవెన్యూ డివిజనల్ కార్యాలయానికి శంకుస్థాపన చేసిన కలెక్టర్, ఎమ్మెల్సీ

బద్వేలు, ఆగస్టు 18 ప్రభాతవార్త :

మునిసిపాలిటీ పరిదిలో సిద్దవటం ప్రధాన రహదారికి పక్కనే ఉన్న 5 ఎకరాల స్థలంలో నూతనంగా రెవెన్యూ డివిజన్ కార్యాలయ నిర్మాణం కొరకు శుక్రవారం ఉదయం . జిల్లా కలెక్టర్ విజయరామారావు, ఆర్డీవో ఆకుల వెంకటరమణ, ఎమ్మెల్సీ డి.సీ గోవిందరెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులతో రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ రామారావు మాట్లాడుతూ సెంచరీ ప్లైవుడ్ పరిశ్రమ రావడానికి ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి కృషి చేశారన్నారు ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతూ రెవిన్యూ డివిజన్ హెూదా కూడా తెచ్చేందుకు అహర్నిశలు శ్రమించారని ప్రశంసించారు, ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ కాంప్లెక్స్ నిర్మాణానికి 3,66 కోట్లు కేటాయించిందని తెలిపారు. అలాగే ప్రధాన పదారికి పక్కనే ఉండడంతో కార్యాలయానికి వచ్చే వారికి కూడా రవాణా సౌకర్యానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా కార్యాలయానికి చేరుకునేలా కార్యాలయం నిర్మాణం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం బద్వేలు, రెవెన్యూ డివిజన్ అధికారిగా పనిచేస్తున్న ఆకుల వెంకటరమణ పనితీరు అందరూ మెచ్చుకునేలా ఉందని ఆయన తెలిపారు. అయితే పార్టీలకు తీతంగా దాదాపు 3. దశాబ్దాలుగా -రెవెన్యూ డివిజన్ కేటాయించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. అయితే తీరా బద్వేలు రెవెన్యూ డివిజన్ అయిన తర్వాత సరైన కార్యాలయం లేకపోవడంతో, మొదట గ్రంథాలయానికి కేటాయించిన భవనంతో తదనంతరం మరో ప్రభుత్వశాఖ అయిన ఉపఖజానా నిర్మించుకున్న భవనంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు విధులు నిర్వహిస్తున్నార న్నారు, రెవెన్యూ డివిజన్ ప్రకటించినప్పుడే ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి 6 కోట్ల నిధులు కేటాయించిన విషయం తెలిసిందే అన్నారు మూడు నెలల్లోగా నిర్మాణం పని పూర్తి చేయాలని ఎలాంటి నాణ్యత లోపం సంభవించిన సంబంధించిన కాంట్రాక్టర్ బాధ్యత వహించాల్సి వస్తుంది అన్నారు, ఏది ఏమైనా ఆర్డిఓ కార్యాలయానికి సొంత భవనానికి భూమి పూజ చేయడం ఎంతో శుభ పరిణామం అన్నారు, అనంతరం ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా బద్వేల్ ప్రాంత ప్రజలకు రెవెన్యూ డివిజన్ హెూదా కలగా మారినప్పటికీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రెవిన్యూ డివిజన్ ప్రకటించారు, ఈ ప్రాంత సమస్యలను బద్వేల్ లోని పరిష్కరించడం జరుగుతుంది కానీ ఆర్డీవో కార్యాలయం అవసరం కాగా ఐదు ఎకరాలలో 3.66 కోట్ల నిర్మించేందుకు శ్రీకారం చుట్టామన్నారు, ఈ ప్రాంతంలో రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఏర్పడితే చుట్టూ ఉండే అనేక మండలాలకు భూ సమస్య పరిష్కారం తక్షణమే అవుతుందని పేర్కొన్నారు, ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కూడా సెంచరీ ప్లైవుడ్ పరిశ్రమ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు, ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ కు పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు పూల మొక్కతో స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కల్లూరు రమణారెడ్డి ఏపీ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ గురంపాటి సుందర రామ్ రెడ్డి టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ అల్లా బకాస్, మున్సిపల్ వైస్ చైర్మన్లు గోపాలస్వామి సాయికృష్ణ, జడ్పిటిసి పోలిరెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి, మాధవరెడ్డి, వంకెల పెద్దపోల్ రెడ్డి బిజ్జం రమణ,దుద్దుకూరు సత్యనారాయణ,సి%శ%గసాని శివయ్య, మున్సిపల్ కన్వీనర్ యద్దారెడ్డి కొత్త శ్రీరాములు కేశవరెడ్డి, తోపాటు మున్సిపల్ కమిషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి డి ఈ సుమన్ రెడ్డి ఏఈ జగదీష్ దీప్తి తోపాటు గోపవరం బద్వేల్ తాసిల్దార్లు, రెవిన్యూ సిబ్బంది మున్సిపల్ సిబ్బందితో పాటు పలువు నాయకులు పాల్గొన్నారు




## రూ. 21.60 కోట్లతో అభివృద్ధి పనులు

### కలెక్టర్ గిరీష పి.ఎస్



రాయచోటి, ఆగస్టు 18 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లాలో ఎంపీ లాడ్స్ మరియు డిఎంఎఫ్ నిధులు రూ.21.60 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రాధాన్యత నిచ్చి వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ గిరీష పి.ఎస్ ఆదేశించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీసి హాలులో ఎంపీ ల్యాడ్స్, డిఎంఎఫ్ నిధులతో జిల్లాలో చేపట్టిన పనుల పురోగతిపై సిపిఓ, మైనింగ్, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఎంపీ లాడ్స్ మరియు డిఎంఎఫ్ నిధులతో 417 వివిధ అభివృద్ధి పనులను రూ.21.60 కోట్ల అంచనాతో చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో ఎంపి లాడ్స్ నిధులు రూ.12.02 కోట్లతో 302 పనులను చేపట్టగా ఇప్పటివరకు రూ.3.52 కోట్లు ఖర్చు చేసి 100పనులను పూర్తి చేశారన్నారు. అలాగే డిఎంఎఫ్ నిధులు రూ.9.58 కోట్ల అంచనాతో 115 పనులు చేపట్టగా రూ. 2.69కోట్లు ఖర్చు చేసి 32 పనులు పూర్తి చేశారని, 79 పనులకు పరిపాలన పరమైన అనుమతులు మంజూరు కాగా మిగిలిన వాటికి అనుమతులు పొందాల్సి ఉందన్నారు. ఆయా నిధులతో ప్రణాళిక ప్రకారం ప్రాధాన్యత పనులను చేపట్టడం జరిగింది. సదరు పనులను త్వరితగతిన పూర్తి చేయాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు. పూర్తి చేసిన పనులకు సంబంధించి ఇప్పటివరకు ఎన్ని బిల్స్ అప్లోడ్ చేశారు, ఇకెన్ని చేయాలని అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. పూర్తి అయిన పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు బిల్లులు అప్లోడ్ చేయాలన్నారు. పూర్తి చేసిన పనుల బిల్లులను ఒక వారంలోగా సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ కృష్ణా నాయక్, ప్లానింగ్ శాఖ ఏడి వెంకట్, జిల్లా మైనింగ్ అధికారి రవిప్రసాద్, ఆర్డబ్ల్యుఎస్ఈ ప్రసన్న కుమార్, జిల్లా ట్రెజరీ అధికారి మహబూబ్, ఇంజనీరింగ్ శాఖల ఈఈలు, జేఈలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి



రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతిచెందిన దృశ్యం

రైల్వేకోడూరు , ఆగస్టు 18 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని గురుమూర్తిపల్లెకు చెందిన నరేంద్ర(25) అనే యువకుడు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు వర్క్ అట్ హోంలో సాఫ్ట్‌వేర్‌గా పనిచేస్తూ అత్యవసర పనిమీద ద్విచక్ర వాహనంలో తిరుపతికి వెళుతున్న సందర్భంలో ప్రధాన రహదారి శెట్టిగుంట వద్ద ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనడంతో సంఘటన స్థలంలోనే నరేంద్ర మృతిచెందినట్లు పోలీసులు పేర్కొన్నారు. యువకుడు ఇటీవలే సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా బెంగుళూరులో పనిచేస్తుండేవాడని, రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన యువకుడి సమాచారం తెలుసుకున్న బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. కేసు నమోదు చేసి శవపరీక్ష నిమిత్తం రాజంపేటకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## రాయలసీమ రేంజ్‌లోని 41 మంది ఎస్సైలకు సీఐలుగా పదోన్నతులు



కడప క్రైం, ఆగస్టు 18, ప్రభాతవార్త:

రాయలసీమ రేంజ్‌లోని 41 మంది ఎస్సైలకు సీఐలుగా పదోన్నతి కల్పిస్తూ కర్నూలు రేంజ్ డీఐజీ ఎస్.సెంథిల్ కుమార్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. పదోన్నతులు పొందిన సీఐలు శుక్రవారం కర్నూలు రేంజ్ డీఐజీ కార్యాలయంలో డీఐజీ సెంథిల్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ ప్రజల ధన, మాన, ప్రాణాలకు భరోసా నిస్తూ పారదర్శకత జవాబుదారీతనంగా పని చేయాలని పోలీసు శాఖకుమంచి పేరు తీసుకురావాలని సూచించారు.

## రాష్ట్ర అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం



దువ్వూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త:

అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం తెదేపాకు సాధ్యమని మైదుకూరు తెదేపా ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జిల్లెళ్ల గ్రామంలో ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో పర్యటించి ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వైకాపా ప్రభుత్వ వ్యతిరేక విధానాలు వివరించారు. రాష్ట్రంలో ప్రజలకు వైకాపా పాలన వల్ల అనేక అనర్థాలు జరుగు తున్నాయని ప్రజలపై వివిధ రకాల పన్నులు విధించి నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. తెదేపా అధికారంలోకి వస్తే తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, బీసీలకు (మిగతా IVవ పేజీలో)

## నేటి నుంచి గండిలో శ్రావణమాసోత్సవాలు

### - నాలుగు శనివారాలపాటు ప్రత్యేక పూజలు





చక్రాయపేట, ఆగస్టు 18ప్రభాతవార్త:

చక్రాయపేట మండలంలో పాపాఘ్ననది ఒడ్డున గండిక్షేత్రంలో వీరాంజనేయ స్వామి శ్రావణ మాసోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఈనెల 19న మొదటి, 26న రెండవ, సెప్టెంబర్ 2న మూడవ, 9న నాల్గొవ శ్రావణ శనివారాల్లో ఉత్సవాలుంటాయి.

**ఎంత్తైన కొండల నడుమ పాపాఘ్ని:**

ఆలయానికి సమీపంలోనే సుమారు 2 వేల అడుగుల ఎత్తైన కొండల నడుమ పాపాఘ్నినది ప్రవహిస్తూ ఉంటుంది. ఈ సుందర దృశ్యం పలువురిని ఆకట్టుకుంటోంది. గండిక్షేత్రం తీర్థాలలో పాపాఘ్నితీర్థం అతి పవిత్రంగా భావిస్తారు. దత్త మండలాలు ఉన్నప్పుడు కలెక్టర్‌గా పనిచేసిన థామస్ మన్రో విదేశీ యువకుడైనా, భారతీయసంస్కృతి గురించి అవగాహన లేకపోయినా పవిత్ర హృదయుడుగా ఉండేవారు. అందుకే అతనికీ గండిక్షేత్రంలోని స్వర్ణ విజయతోరణం దర్శనం ఇచ్చిందని పలువురు పేర్కొంటున్నారు. పాపాఘ్ని నదిలో స్నానాలు ఆచరించి అంజన్నను దర్శిస్తే మంచిదంటారు. పాపాఘ్ననది కర్నాటక రాష్ట్రంలో కోలార్ జిల్లా నందిగాను పుట్టి సుదీర్ఘంగా అనంతపురం జిల్లాలో వ్యాపించి చిత్తూరు నుంచి కడప జిల్లాలోకి చేరి పాపాఘ్నిలోకి ప్రవహించిన గండి అంజన్న పాదాల వద్ద ప్రవహిస్తూ సంగమేశ్వర వద్ద పెన్నానదిలో అంతర్భాగమవుతుందని చరిత్ర చెబుతోంది.

**గండి అంజన్న క్షేత్రానికి చేరుకోవాలంటే :**

గండి వీరాంజనేయ స్వామి ఆలయానికి చేరుకోవాలంటే తిరుపతి నుంచి పీలేరు, రాయచోటి, లక్కిరెడ్డిపల్లె మీదుగా గండిక్షేత్రానికి చేరుకోవచ్చు. అలాగే కర్నూలు నుంచి వచ్చే భక్తులకు కడప మీదుగా వేంపల్లి, రామాపురం, లక్కిరెడ్డిపల్లి, చక్రాయపేటల మీదుగా గండి క్షేత్రానికి చేరుకోవచ్చు. అనంతరం నుంచి వచ్చే వారికి పులివెందుల మీదుగా వేంపల్లి, గండి క్షే త్రానికి చేరుకోవచ్చు. జమ్మలమడుగు నుంచి ప్రొద్దుటూరు, యర్రగుంట్ల, వేంపల్లి మీదుగా గండికి చేరుకోవచ్చు. ప్రనతి ఏడాది ఇతర రాష్ట్రాలనుంచి కూడా తండోపతండాలుగా అత్యధిక సంఖ్యలో యాత్రికులు శ్రావణమాసంలో ఆంజనేయ స్వామిని దర్శించుకోవడానికి వస్తున్నారు. స్వామివారి అలంకరణకు తమిళనాడు రాష్ట్రం అంబూరు నుంచి ప్రత్యేక పూల అలంకరణ చేయించారు. ఆలయం, పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక విద్యుత్ లైట్లు ఏర్పాటు చేశారు. యాత్రికులకు సౌకర్యంగా క్యూలైన్లు, త్రాగునీరు, దాతలచే నిరంతరాయంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. స్నానం చేయడానికి నదిలో బోర్లు చేయించి షవర్లు ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలను టిటిడి వారి సౌజన్యంతో ఒక పెద్ద జన్మని షెడ్ నిర్మించారు. మొబైల్ టాయిలెట్లు, చలువ పందిళ్లు, పోలీసు ఔట్‌పోస్టు, వైద్య శిబిరం వంటి సౌకర్యాలు కల్పించారు. యాత్రికుల కాలక్షేపానికి పౌరాణిక నాటకాలు, భరత నాట్యం, తోలుబొమ్మలాటలు, చెక్కభజనలు, కోలాటాలు నిర్వహిస్తారు. వేంపల్లె వైపు నుంచి వచ్చే యాత్రికులకు వీరన్నగట్టుపల్లె నుంచి రాయచోటి నుంచి వచ్చే వారికి అద్దాల మర్రికాస్ నుంచి గండి క్షేత్రానికి ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామని ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు.

## 90శాతం మేరా ఇంటింటి సర్వేను పూర్తి చేయాలి

### విసి ద్వారా కలెక్టర్లతో సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి



కడప, ఆగస్టు 18 ప్రభాతవార్త :

ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2024 ను ఎలాంటి పెండింగ్ లేకుండా.. ఇంటింటి సర్వేని 90% వరకు పూర్తి చేశామని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో) ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. శుక్రవారం రాజధాని అమరావతి నుంచి వీడియో కాన్ఫిరెన్సు ద్వారా.. ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా పురోగతిపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ఎక్స్ అఫిషియో కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా.. అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి.. కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్, వి.విజయ్ రామరాజు తోపాటు.. కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఈవో ముఖేష్ మీనా.. ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా కోసం చేపట్టిన ఇంటింటి సర్వే పురోగతిపై.. జిల్లాల వారీగా కలెక్టర్లతో సమీక్షించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2024వ సంవత్సరం జనవరి 5న తుది ఓటర్ల ఎన్నికల సంక్షిప్త సవరణ జాబితాను సిద్ధం చేయాల్సి ఉందని.. అందులో భాగంగా ఈ నెల 21వ తేదీ లోపు ఇంటింటి సర్వేని పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల కమీషన్ విధి విధానాల మేరకు జిల్లాలో అన్ని కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తున్నామని.. రాష్ట్ర ఎన్నికల అధికారికి తెలిపారు. బి.ఎల్.ఓ. యాప్, ఫిజికల్ ప్రక్రియ ప్రకారం.. జిల్లాలో ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతోందన్నారు. జిల్లాలో ఇప్పటికే 90% పూర్తి చేశామని.. మిగతా పెండెన్సీ కూడా కేవలం కడప మున్సిపాలిటీ పరిధిలో డోర్ నెంబర్లు సరిగా లేకపోవడం కారణంగానే ఏర్పడిందన్నారు. పొలిటికల్ పార్టీ ప్రతినిధుల సహకారం కూడా తీసుకుంటున్నామని.. మరో రెండు మూడు రోజుల్లో ఇంటింటి సర్వే పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. డుప్లికేట్ ఓటర్లు, ఇతర ప్రదేశాలకు వలస పోయిన వారు, మరణించిన వారు, కొత్తగా వివాహం అయ్యి వేరే ఊళ్లకు వెళ్లిన వారు, పునరావృతం అయిన పేర్లు వంటి తొలగింపు చర్యలు పక్కాగా చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో గంగాధర గౌడ్, ఎస్డీసి రామ్మోహన్, సంబందిత శాఖకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ఎంతో కృషి

### ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



రాయచోటి, ఆగస్టు 18 ప్రభాతవార్త :

మహిళలను మంచి వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దడమే జగనన్న ధ్యేయమని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు.శుక్రవారం రాయచోటి పట్టణంలోని మెప్మాభవన సముదాయంలో నూతనంగా ఏర్పాటు చేసిన మెప్మా అర్బన్ మార్కెట్, ఆహా క్యాంటీన్ ప్రారంభంలో మెప్మా ఎం డి విజయ లక్ష్మి, మున్సి చైర్మన్ ఫయాజ్ బాషలతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జగనన్న మహిళా మార్టు ప్రథమ, వార్షికోత్సవంలో వారు పాల్గొన్నారు. మొదటగా మెప్మా ఎండి విజయక్ష్మి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం మహిళలను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తోందన్నారు. ప్రభుత్వ ప్రోత్సహాన్ని వినియోగించుకుని మహిళలు. స్వయంకృషితో ఆర్థికంగా మరింతగా పైకి ఎదగాలంటూ కోరారు. ఎస్ మహిళలే పెట్టుబడి పెట్టడం, వ్యాపారం చేయడం, లాభాలను ఆర్జించడమే ధ్యేయంగా దేశంలోనే మొట్టమొదటగా రాష్ట్రంతో జగనన్న మహిళా మార్టులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎస్ హెచ్ జి మహిళలంతా జగనన్న మహిళామార్టులో నిత్యావసర సరుకులు కొనుగోలు చేయడం ద్వారా మార్టులను మరింత అభివృద్ధిపథంలోకి తీసుకుపోవాలంటూ కోరారు. ఎస్ హెచ్ జి మహిళలు మార్ట్ మనది - లాభాలు మనవి అనే కాన్సెప్ట్‌తో ముందుకు సాగాలన్నారు. త్వరలో రాష్ట్రంలో మున్సిపాలిటీ ప్రోత్సాహంతో మహిళాభివృద్ధికి విశేషంగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. పట్టణం నడిబొడ్డున ఉన్న మున్సిపాలిటీ భవనాన్ని జగనన్న మహిళామార్టు ఏర్పాటుకు ఉచితంగా యిప్పించేందుకు ఎంతో కృషిచేశామన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ వ్యాపారం, లాభాలు సాధించవచ్చునన్న విషయాన్ని మహిళలు జగనన్న మహిళా మార్టుల ద్వారా నిరూపించారన్నారు. గత ఏడాది రూ.14.5 లక్షలుగా ఉన్న పెట్టుబడి మార్టులో ఆర్జించిన లాభాల కారణంగా నేడు రూ.21లక్షలకు పెరిగిందన్నారు. మహిళలు వ్యాపారంలో మెళకువలు నేర్చుకోవడం ద్వారా స్వయం ఉపాధిని కల్పించుకోవడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందుకోసం ప్రభుత్వం చేయూత. ఆసరా, కాపు నేస్తం తదితర పథకాలను అమలుపరుస్తోందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ గంగా ప్రసాద్, కౌన్సిలర్ ఆసిలీఖాన్, మెప్మా పట్టణ అధికారి అబ్బాస్ అలీఖాన్, మెప్మా జిల్లా అధికారులు ఆదినారాయణ, నాగరాజు, శ్రీనివాసరావు, రమేష్, నాయకులు ఇర్షాద్ పాల్గొన్నారు.

## పేదల అభివద్ధే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే చింతలరామచంద్రారెడ్డి



ప్రజలతో మాట్లాడుతున్న మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు, ఆగస్టు 18 ప్రభాతవార్తః

పేదల అభివద్ధే ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం పద్మావతి నగర్, లైబ్రరీ వీధి తదితర ప్రాంతాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో అభివద్ధి సంక్షేమ పథకాలు లబ్ధిపొందిన వారి వివరాలను చదివి వినిపించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాజీ ఎమ్మెల్యే జీవి. శ్రీనాదరెడ్డిలు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలుచేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్ర అభివద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని ప్రజలు కూడా వీటిని తిప్పికొట్టాలన్నారు. మంచి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలన్నారు. మరోసారి రాష్ట్రానికి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని చేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ ఏటి. రత్నశేఖర్‌రెడ్డి, సర్పంచిలు హబీబ్‌బాషా, జగన్‌మోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఎన్‌విచలపతి, హరిత, ఎంపీ పీఆర్‌ఓ ఉదయ్, మహిళా అధ్యక్షురాలుమహితా ఆనంద్, విద్యార్థి సంఘ నాయకులు చక్రధర్, రమేష్, ఏఎంసీ డైరెక్టర్లు కాలనీ చిన్న,సచిన్ రాజగోపాల్ రెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే మేడా మల్లికార్జురెడ్డి



వికలాంగునితో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

రాజంపేట అర్బన్, ఆగస్టు 18 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని దివ్యాంగుల సంక్షేమం కోసం అంకితభావంతో కృషి చేస్తామని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. దివా ్యంగుల సంక్షేమం కోసం జగనన్న ప్రత్యేక కార ్యక్రమాలను చేపడుతున్నారని పేర్కొన్నారు. శుక్రవారం మన్నూరు జడ్‌పి హైస్కూల్లో కాన్పూర్‌కు చెందిన అలింకో కంపెని వికలాంగుల ప్రత్యేక అవసరాలు తీర్చేందుకు అవసరమైన పరికరాలను అందించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని మేడా ప్రారంభించారు. విభిన్నప్రతిభావంతుల నుంచి దరఖాస్తులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎవరెవరికి ఏయే పరికరాలు అవసరమో తెలుసుకుని ఆ మేరకు వారికి అందేలా దరఖాస్తులను పూర్తి చేయాలని వికలాంగులశాఖ అధికారులను స్థానిక వైకాపా నేతలను ఆదేశించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి తరలివచ్చిన దివ్యాంగుల కోసం భోజన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్‌వి కృష్ణకిషోర్, అలింకో కంపెని కోఆర్డినేటర్ సునీత, వైకాపా నేతలు హస్తవరం ఉమామహేశ్వర్‌రెడ్డి, వద్దె రమణ, ఎంపిటిసి బాబు, సత్యాల రామక్రిష్ణ, మురళిఆచారి, రామ్‌నగర్ శ్రీను, మిరియాల సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## గుట్టపై ఇంటి స్థలం మాకొద్దు

ఓబులవారిపల్లె, ఆగస్టు 18, ప్రభాతవార్త:

మంగంపేట ఏపీ ఎండీసీ సంస్థ గనుల అభివృద్ధి కోసం ఇల్లు, భూములు కోల్పోయిన నిర్వాసితులకు సురక్షిత ప్రాంతాలలో ఆసరా ఇవ్వాలని ప్రభుత్వ అధికారులకు మంగంపేట దళితులు విన్నవించుకుంటున్నారు. అయిన వారికి ఆకులు, కాని వారికి కంచాల్లో ఉన్నట్లు ఏపీఎండీసీ అధికారులు దళితులకు గుట్టలపైన, కొండలపైన ఇంటి స్థలాలు మంజూరు చేసి ఇక్కడే ఇల్లు నిర్మించుకోవాలని అధికారులు ఆదేశిస్తున్నట్లు దళితులు ఆరోపిస్తున్నారు. వారు పలు మార్లు మంగంపేట కలెక్టరును కలిసి విన్నవించినా ఆయన ఇచ్చిన చోటే ఇల్లు నిర్మించుకోవాలని అప్పటికప్పుడు చెబితే అభ్యంతరాలు ఎలా అని ప్రశ్నించినట్లు వారు వాపోయారు. అనుకూలంగా లేని గుట్టలు చదును చేయించి నాలుగు ముఖాలు చూపించి సురక్షిత ప్రాంతంగా మార్చి ఇల్లు కట్టుకోవాలని అనడం సబబు కాదన్నారు. కట్టుకునేందుకు అనువుగా ఉండేలా ఇంటి నిర్మాణం పనులు అనుకూలంగా జరిగే విధంగా స్థలాలు ఇవ్వాలని దళితులు అధికారులను కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చొరవ చూపి దళితులకు సంబంధించిన ఇంటి స్థలాలు అనువుగా ఉండేలా ఇంటి నిర్మాణాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఎన్నికలకు బందోబస్తు : ఎస్.ఐ

సిద్దవటం, ఆగస్టు 18, ప్రభాతవార్త:

సిద్దవటం మండలం మాధవరం, ఉప్పరపల్లె గ్రామ పంచాయతీలలో శనివారం జరిగే వార్డు మెంబర్లు ఎన్నికకు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్సై లక్ష్మీనారాయణ తెలిపారు. పోలింగ్ బూతుల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొని ఇంటికి చేరుకోవాలని ఎక్కడా గుంపులు గుంపులుగా ఉండకూడదని వేరొక గ్రామానికి చెందిన వ్యక్తులు ఉండరాదన్నారు. ఓటు హక్కు కలిగిన వారు మాత్రమే ఉండాలని ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## హ్యాండ్‌బాల్ పోటీలలో విజయం సాధించాలి

– చిన్నపరెడ్డి, శివప్రసాద్

కడప కార్పొరేషన్, ఆగస్టు 18, ప్రభాతవార్త:



హ్యాండ్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో సత్తా చాటాలని విజయం సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలని వైఎస్ఆర్ హ్యాండ్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మానస చిన్నపరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శివప్రసాద్, లయన్స్ క్లబ్ కడప అన్నమయ్య అధ్యక్షుడు పోతుల వెంకటరామిరెడ్డి క్రీడాకారులకు పిలుపు నిచ్చారు. శుక్రవారం కడప మున్సిపల్ మైదానంలోని ఇన్నర్ గేమ్స్ ఆవరణలో క్రీడా కిడ్స్‌ను హ్యాండ్ బాల్ క్రీడాకారులకు అందజేశారు. ఒంగోలులో వారం రోజుల పాటు రాష్ట్ర స్థాయిలో జరిగే హ్యాండ్ బాల్ క్రీడా పోటీలకు జిల్లా నుంచి 16 మంది క్రీడాకారులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా క్రీడాకారుల నుద్దేశించి వారు మాట్లాడారు. క్రీడాకారులు క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. గెలుపు ఓటమిలను సమానంగా స్వీకరించాలని తెలిపారు. విజయాన్ని సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు. క్రీడాకారులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో కోచ్ మునాఫ్, జనార్దన్‌రాజు, బొగాల కొండారెడ్డి, లయన్ క్లబ్ ట్రెజరర్ దేవికి రవి, కె.సంజీవరెడ్డి, హ్యాండ్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేసిన జగన్ సర్కార్

కడప కార్పొరేషన్, ఆగస్టు 18, ప్రభాతవార్త:



కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేసి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నిలబెట్టుకున్నారని ఏపీ ప్రభుత్వ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ఛైర్మన్ వెంకటరామిరెడ్డి, రాష్ట్ర వైస్ ఛైర్మన్ ఏపీ మెడికల్ అండ్ హెల్త్ (వైఎస్ఆర్ టీయూసీ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేసా ప్రసాద్ కొనియాడారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చి 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు కమిటీలతో కాలయాపన చేస్తూ ఇచ్చిన వాగ్దానాన్ని తుంగలో తొక్కారని విమర్శించారు. శుక్రవారం కడపలో విలేకరులతో వారు మాట్లాడుతూ 2014 జూన్ 2 ముందు నియమించబడినా ఇప్పటికీ కొనసాగుతున్న కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజేషన్ చేయాలని నిర్ణయం తీసుకొని, ఆగస్టు 15న ఆ ఫైల్‌పై సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సంతకం కూడా చేయడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి త్వరలో ఉత్తర్వులు కూడా వెలువడతాయని వెల్లడించారు. గత 20 ఏళ్ల నుంచి రెగ్యులర్ కాని ఉద్యోగులలో సీఎం వెలుగులు నింపు తున్నారని కొనియాడారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని కీర్తించారు.

## పీఎం ఉపాధి కల్పన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

– జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి గుణశేఖర్ పిళ్లై



కలికిరి, ఆగస్టు 18, ప్రభాతవార్త: ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకంతో బ్యాంకుల నుంచి రుణాలు పొంది ఆ రుణంతో పాడి ఆవులు కొనుగోలు చేసి వచ్చిన ఆదాయంతో రైతులు మరింత ఆర్థికంగా ఎదగాలని అన్నమయ్య జిల్లా పశుసంవర్ధకశాఖాధికారి డా.గుణశేఖర్ పిళ్లై రైతులకు సూచించారు. శుక్రవారం మర్రికుంటపల్లె పంచాయతీలో లేగదూడల ప్రదర్శన కార్యక్రమం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారి డా.గుణశేఖర్ పిళ్లై మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ష్యూరిటీ లేకుండా పీఎం ఉపాధి కల్పన పథకంలో బ్యాంకుల నుంచి రుణాలు పొందవచ్చన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రైతులకు 35శాతం సబ్సిడీతో ప్రభుత్వం రుణాలు అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈవో బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఉచిత యద సూదులు పెయ్యదూడల కోసమే లింగ క్రమబద్ధీకరించిన యద సూదులు ఉపయోగించుకోవాలని రైతులకు సూచించారు. ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డా.కె.వెంకట హరినాయుడు దానా ప్రాముఖ్యత, పోషక టీకాల గురించి రైతులకు వివరించారు. అనంతరం లేగదూడల ప్రదర్శన కార్యక్రమంలో ఎంపిక చేసిన రైతులకు బహుమతులు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమానికి డా.వెట్ ఫార్మశీ ప్రైవేట్ లిమిటెడ్ టీఎస్ఎం శరత్ హాజరై వారందించే మందులపై రైతులకు అవగాహన కల్పించారు. స్కై మిల్క్ ప్లస్ సంస్థ సేల్స్ మేనేజర్ నవీన్‌కుమార్ తమ సంస్థ అందించే పరికరాలపై రైతులకు అవగాహన కలిపించారు. కార్యక్రమంలో కలికిరి ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్, జడ్పీటీసీ పద్మజా లోకవర్ధన్, కలికిరి మండల ప్రత్యేక ఆహ్వా నితులు రత్నశేఖర్‌రెడ్డి, వైసీపీ కన్వీనర్ చింతల రమేష్ కుమార్‌రెడ్డి, కలికిరి మండల పశువైద్యాధికారి గిరినాథ్‌రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్లు పలువురు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాలి

– టీడీపీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు

కడప వైద్యవిభాగం, ఆగస్టు 18, ప్రభాతవార్త:



కడప నగరంలోని కోఆపరేటివ్ కాలనీలో గల తన కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీంబాబు మాట్లాడుతూ కడప నగరంలోని 43వ డివిజన్ సీనియర్ నాయకుడు సజ్జా సాయిబాబా మృతి చెందినస్థానంలో పాత కమిటీ ఉంటుందని నూతనంగా సయ్యద్ యూనుస్ 43వ డివిజన్ అధ్యక్షులుగా నియమించి నియామక పత్రం అందివ్వడం జరిగింది. ప్రతి కార్యకర్త తెదేపాలో ఒక సైనికుడిగా పని చేసి రాబోయే రోజుల్లో కడప నియోజకవర్గంలో తెదేపా జెండాను ఎగురవేసి ఈ రాష్ట్రానికి దళితులకు, కార్యక్రమంలో తెదేపా నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండారెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, కొండా సుబ్బయ్య, నజీర్, మేకల వెంకటేష్ యాదవ్, సానపురెడ్డి రవిశంకర్‌రెడ్డి, బండి జయశేఖర్, గాజులపల్లెరాఘవ, మేకల దేవ, దస్తగిరి, ప్రేమ్‌కుమార్, షేక్ ఇమ్రాన్, ఆదిల్, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మారిషస్ ప్రభుత్వ పురస్కారానికి ఎమ్మెల్సీ ఎంపికపై హర్షం

సిద్దవటం, ఆగస్టు 18, ప్రభాతవార్త:

విద్యా రంగానికి, వేలాది మంది విద్యార్థుల బంగారు భవితకు బాట వేసిన కడపలోని సాయిబాబా విద్యా సంస్థల ఛైర్మన్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి మారిషస్ ప్రభుత్వం అందించే పురస్కారానికి ఎంపిక కావడం పట్ల డ్రాయింగ్, క్రాఫ్ట్, పీఈటీ పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ హాజీమలంగ్, కార్యదర్శి యోహాన్, కోశాధికారి బద్వేలు చిన్న వెంకటయ్య హర్షం వ్యక్తం చేశారు. సిద్దవటంలో శుక్రవారం వారు మాట్లాడుతూ మారిషస్ ప్రభుత్వ విద్యావాఖ సహకారంతో ఇంటలిజెన్స్ మైండ్ ట్రస్ట్–2023కు ఎక్స్‌లెన్స్ ఇన్ స్కూల్ అవార్డును ఎంపిక చేయడం అభినందనీయమన్నారు. ఆగస్టు 23వ తేదీన మారిషస్ సెక్రటేరియట్‌లో ఆదేశ అధ్యక్షుడు చేతుల మీదుగా పురస్కారాన్ని ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి అందుకున్నారని చెప్పారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని పురస్కారాలు అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

## టి.చదిపిరాళ్లలో వరిపంట పొలంబడి కార్యక్రమం

కమలాపురం, ఆగస్టు 18, ప్రభాతవార్త:



కమలాపురం మండలంలోని టి.చది పి రాళ్ల గ్రామంలో వరి పంట పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా సహాయ వ్యవసాయ సంచాల కులు ఎ.వి.నరసింహారెడ్డి పాల్గొన్నారు. సహాయ వ్యవసాయసంచాలకులు మాట్లా డుతూ వరి నాట్లు వేసే సమయంలో నారు కొనలు తుంచి నాటాలని వివరిం చారు. దీని ద్వారా వరిలో కాండం తొలుచు పురుగును గుడ్డు దశలోనే నివారించ వచ్చు అని తెలిపారు. వరిలో తప్పని సరిగా కాలిబాటలు 2 మీటర్లకు గాను 20 సెం.మీ వదులుకొని కాలిబాటలు తీసి సుడి దోమ పురుగును నివారిం చవచ్చని తెలిపారు. వరి నాట్లు నాటిన రెండు వారాల తరువాత కార్బో ప్యూరాన్ 3జీ లేదా కార్టప్ హైడ్రోక్లోరైడ్ 4జీ గుళికలు తప్పని సరిగా వాడాలన్నారు. మండల వ్యవసాయాధికారి ఎం. సరస్వతి మాట్లాడుతూ రైతులు ఎరువుల యాజమాన్యాన్ని చేపట్టాలని కాంప్లెక్సు ఎరువులను ఎట్టి పరిస్థితుల్లో కూడా పైపాటుగా వినియో గించరాదన్నారు. యూరియాను మూడు విడతలుగా పంటకు వేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పలు సలహాలు, సూచనలు రైతులకు అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి దస్తగిరి, వీఏఏలు మమత, వెంకట కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణీకి అండగా బ్లూ కోల్ట్ పోలీసులు

కడప క్రైం, ఆగస్టు 18, ప్రభాతవార్త:



చిన్నచౌకు పరిధిలోని పక్కీరుపల్లిలో తెల్లవారుజామున 4 గంటల సమయంలో పురిటి నొప్పులు అధికం కావడంతో మహిళ తతీవ్ర వేదనకు గురికావడాన్ని గస్తీ నిర్వహిస్తున్న బ్లూకోల్ట్స్ పోలీసులు గుర్తించారు. ఈ సందర్భంగా వారు రక్షక్ వాహనంలోనే గర్భిణీని ఎక్కించుకొని సమీపంలోని బస్టాండు వద్దకు అనంతరం 108 వాహనంలో రిమ్స్‌కు తరలించారు. సకాలంలో పోలీసులు స్పందించడంతో గర్భిణీకి ప్రాణాపాయం తప్పినట్లు సమాచారం. ఆపదలో ఆఉకున్న పోలీసులకు బాధితురాలు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. స్ఫూర్తిదాయక సేవలు అందించిన చిన్నచౌకు ఏఎస్సై అబ్రహాం, సిబ్బందిని జిల్లా ఎస్పీ అన్బురాజన్ ప్రత్యేకంగా అభినందించారు.

## ముగ్గురు నిందితులకు జైలు శిక్ష, జరిమానా

కడప క్రైం, ఆగస్టు 18, ప్రభాతవార్త:



ఘర్షణ కేసులో కేసు రుజువు కావడంతో ముగ్గురు నిందితులు అంకిరెడ్డి అమర్‌నాథ్‌రెడ్డి, అంకిరెడ్డి రామకృష్ణారెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డిలకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ శుక్రవారం ప్రొద్దుటూరు కోర్టులో జడ్జీ తిర్పు ఇచ్చారు. వివరాల్లోకి వెళ్తే.. కొండాపురం మండలం బురుజుపల్లి గ్రామంలో 2016 జూన్ 4న పొలం వద్ద ఫిర్యాది అయిన అంకిరెడ్డి ఉమామహేశ్వర్‌రెడ్డిని పొలం తగాదాలతో ఆయుధాలతో పైముగ్గురు నిందితులు దాడి చేయడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాళ్లప్రొద్దుటూరులో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసులో తాళ్ల ప్రొద్దుటూరు పోలీసులు దర్యాప్తు నిర్వహించి సరైన సమయంలో సాక్షులను కోర్టు నందు హాజరు పరచడంతో పాటు సాక్షులచే జరిగిన నేరాన్ని కోర్టు వారికి వినిపించడంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.ఓబులేసు కృషి చేయడంతో నిందితులైన అమర్‌నాథ్‌రెడ్డికి ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్షతో పాటు రూ.30వేలు జరిమానా, రామకృష్ణారెడ్డికి, నవీన్‌కుమార్‌రెడ్డిలకు 6 నెలలు శిక్ష మరియు రూ.10వేలు జరిమానా విధించడం జరిగింది. నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన తాళ్ల ప్రొద్దుటూరు ఎస్సైగా పని చేసిన కృష్ణయ్య, కోర్టు కానిస్టేబుల్ నరసింహులు, తాళ్లప్రొద్దుటూరు ఎస్సై మోహన్‌ను కొండాపురం ఇన్‌స్పెక్టర్ ఎం.సుదర్శన్ ప్రసాద్‌ను జమ్మలమడుగు డీఎస్పీ నాగరాజును పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.

## ఏడుగురు జూదరులు అరెస్ట్

దువ్వూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మురళీనగర్ క్రాస్ రోడ్డు వద్ద జూదం ఆడుతున్న ఏడుమందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.3700 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం గ్రామంలో తనిఖీలో భాగంగా వెళ్తుండగా జూదం ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నామని వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ఉపాధిహామి సిబ్బందితో సమీక్ష సమావేశం



చిట్వేలి, ఆగస్టు 18 ప్రభాతవార్త

చిట్వేలి ఉపాధిహామి సిబ్బందితో రాజంపేట క్లస్టర్ ఎపిడి ప్రతాప్ ఆధ్వర్యంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించినట్లు ఎపిఒ చంద్రకళ పత్రికా ప్రకటనలో తెలిపారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ అవెన్యూ బ్లాంక్ ప్లాంటేషన్, కూలీల సంఖ్య పెంపు తదితర విషయాలపై చర్చించినట్లు ఆమె తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరచి స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రిచే అవార్డు పొందిన ఎపిడి ప్రతాప్‌కు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో ఇసి ఓబులేశు, టిఎలు వీరయ్య, శ్రీనివాసులు, బిఎఫ్‌టి మల్లిక, క్షేత్రసహాయకులు న రసింహా, సాయి, పెంచలయ్య, రవి, రామయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలకు కనీస వేతనం ఇవ్వాలి

ఏఐటియుసి కార్యదర్శి సాంబశివ

మదనపల్లె, ఆగస్టు 18 ప్రభాతవార్త :

ఆశా కార్యకర్తలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాన పనికి సమాన వేతనం ఇవ్వడంలో వైఫల్యం చెందాయని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు. ఈసందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి వార్డు సచివాలయ వ్యవస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు పనికి తగ్గట్లు వేతనాలు ఇవ్వడం లేదన్నారు. గర్భవతులకు, బాలింతలకు, పసిపిల్లలకు పలు రకాలైన వైద్యసేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. ఆశా కార్యకర్తలకు ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ప్రకారం గౌరవ వేతనం కల్పించాలని, వారికి రావాల్సిన అన్ని సౌకర్యాలు పోరాటాలతో సాధించుకోవాలని పిలుపునిచ్చారు. మెడికల్ ఆఫీసర్లు ఆశా కార్యకర్తలకు సెలవులు లేవని ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. అలాంటి మెడికల్ ఆఫీసర్ల పద్ధతి మార్చుకోకపోతే ఆశా కార్యకర్తలతో ఆందోళన చేస్తాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఏఐటియుసి నాయకులు పాల్గొన్నారు.

## మిట్స్ విద్యార్థులు చిప్పిలి చెక్‌డ్యాంల సందర్శన

కురబలకోట, ఆగస్టు 18 ప్రభాతవార్త



మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ చదువుతున్న విద్యార్థులు ఇండస్ట్రీ విజిట్‌లో భాగంగా మదనపల్లెలోని చిప్పిలి సమీపంలో ఉన్న చిప్పిలి చెక్‌డ్యాం పనుల ను శుక్రవారం సందర్శించారు. ఇక్కడి పనితీరుపై విజయబాస్కర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్, ఇరిగేషన్ డిపార్ట్‌మెంటులను విద్యార్థులు అడిగి తెలుసు కొన్నారు. జరుగుతున్న డిఫరెన్సెల్ జియోస్పెషియల్ పొజిషినింగ్‌సిస్టం (డిజిపిఎస్) భూమి స్థాయి హెచ్చుతగ్గులను ఎలా కనుక్కోవాలో విద్యార్థులకు తెలియ జేశారు. ఈ పరికరం దాదాపుగా 32 సాటిలైట్‌లతో అనుసంధానమై పని చేస్తుందని దీంతో కచ్చితమైన ఫలితాలను పొందవచ్చునని విద్యార్థులకు తెలి పారు. సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఈ టెక్నాలజీ, ఎంతో ముఖ్యమని తెలిపారు. ఎత్తైన కట్టడాల్లో ఇటువంటి కచ్చితమైన ఫలితాలు ఎంతో ముఖ్యమని, కట్టడంలో నాణ్యత ముఖ్యమని విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థు లతో పాటు అధ్యాపకులు డాక్టర్ ప్రేమనాథ్, అనిత, వీరేష్‌లు పాల్గొన్నారు.

## నేడు మండల సాధారణ సర్వసభ్య సమావేశం

రామసముద్రం, ఆగస్టు 18 ప్రభాతవార్త :

మండల ప్రజాపరిసత్ సాధారణ సమావేశం ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం నిర్వహించబడుతుందని ఎంపిడిఓ నారాయణస్వామి తెలిపారు. ఈ సర్వ సభ్య సమావేశం మండల అధ్యక్షులు కుసుమకుమారి హాజరవుతారని సమా వేశానికి ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు, పంచాయతీ సర్పంచ్‌లు, మండల అధికారులు తప్పక హాజరు కావాలని తెలిపారు.

## విద్యాసంస్థల్లో కన్స్యూమర్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలి

జిల్లా డిసిఎస్ఓ రఘురాం

మదనపల్లెక్రైం, ఆగస్టు 18 ప్రభాతవార్త



వినియోగదారుల హక్కుల పరిరక్షణలో భాగంగా సమస్య ఎదురైతే ఎలా పరిష్కరించుకోవాలి, ఎవరిని కలవాలి దీనికోసం పనిచేసే సంస్థలు ఏంటి అనే విషయాలపై అవగాహన కలిగించేందుకు విద్యాసంస్థల్లో కన్స్యూమర్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి రఘురాం, ఫుడ్ సేఫ్టీ అధికారి డాక్టర్ షమీంబాషాలు అన్నారు. ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం జిల్లా డిపార్ట్‌మెంట్ ఆఫ్ కన్స్యూమర్ ఆఫైర్స్, ఫుడ్, సివిల్ సప్లైయిస్ డిపార్ట్‌మెట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో స్కూల్ కన్స్యూమర్ క్లబ్స్ ఏర్పాటుపై జిల్లా స్థాయి పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో డిసిఓ రఘురాం మాట్లాడుతూ తెలివైన కొనోలు పద్ధతి వినియోగదారు విద్య, సైబర్ క్రైమ్ వినియోగదారుల రక్షణ చట్టం 2019 తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ వినియోగదారుల రక్షణ చట్టంలోని అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వినియోగదారలు ఏ వస్తువు కొన్నా అది వినియోగదారునికి ఉపయోగపడాలే కాని హానీ కలిగించరాదని వాటివల్ల భద్రత ఉండాలన్నారు. నకిలీ వస్తువుల విక్రయంపై జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. వినియోగదారుల రక్షణ చట్టం 2019పై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు జిల్లాలోని ప్రతి హైస్కూల్‌లో 8, 9వ తరగతి విద్యార్థులతో ఒక కన్స్యూమర్ క్లబ్‌ను ప్రారంభించాలన్నారు. దీని నిర్వహణకు ఒక ఉపాధ్యాయునిడిని నియమించి ఆయన ఆధ్వర్యంలో ప్రతినెలా సమావేశం ఏర్పాటు చేసి వినియోగదారులకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ పవన్‌కుమార్‌ఖ, షఫీవుల్లా, ఎంపిడిఓ భానుప్రసాద్, ఎంఈఓ ప్రభా కర్‌రెడ్డి, సివిల్ సప్లయిర్ డిటి రెడ్డప్ప పాల్గొన్నారు.

## గ్రామీణ రోడ్లకు మహర్దశ

జడ్పిటిసి ఉదయ్‌కుమార్

మదనపల్లె, ఆగస్టు 18 ప్రభాతవార్త :



మదనపల్లె రూరల్ మండలంలోని గ్రామీణ రోడ్లకు మహర్దశ అంటూ మండల జడ్పిటిసి ఉదయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం రూరల్ మండలంలోని మాలేపాడు ఆవులపల్లెలో జరుగుతున్న రహదారుల పనులను పరిశీలించి పనులన్నీ త్వరతిగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రహదారుల నిర్మాణానికి సుమారు రూ.40కోట్లు నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ పనుల్లో నాణ్యత లోపించకుండా ప్రజలకు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ఈ పనులన్నీ ఏపి గ్రామీణ రహదారుల అభివృద్ధి పథకంకింద మంజూరు అయ్యాయన్నారు. మండల అభివృద్ధి కోసం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషాల కృషితో నిధులు మంజూరై పనులు జరుగుతున్నాయన్నారు. ఆయనతో పాటు స్థానిక రైతులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మారెమ్మ ఆలయానికి పారిశ్రామికవేత్త జయచంద్రారెడ్డి రూ.లక్ష విరాళం

మదనపల్లె, ఆగస్టు 18 ప్రభాతవార్త :



మొలకలచెరువు మండలం పర్తికోట గ్రామంలో వెలిసిన మారెమ్మ గుడి ప్రహరీ గోడ నిర్మాణానికి పారిశ్రామిక వేత్త మొరుసు కాపు రెడ్డిసంఘం కదిరి నాధుని కోట దాసిరిపల్లె జయచంద్రారెడ్డి విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా జయ చంద్రారెడ్డి రూ.1లక్ష, మంత్రి గిరిధర్‌రెడ్డి రూ.50వేలు విరాళం ఇచ్చారు. మారెమ్మ ఆలయ నిర్మాణ పనులను ప్రజలు అంద రూ కలిసి ఆలయాన్ని నిర్మించారు. ప్రహరీగో నిర్మాణం చేపట్టాలని గ్రామ పెద్దలు మాధవరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి, రాజశేఖర్‌లు జయచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా స్పందించిన ఆయన తనవంతు రూ.1లక్ష, మంత్రి గిరిధర్‌రెడ్డి రూ.50వేలు అందించడం జరిగిందన్నారు. వేపూరికోటకు చెందిన మార్క్రిరి ఆంజినేయరెడ్డి రూ.1116, మాజీఉపసర్పంచ్ ముత్రశ్రీరాములురెడ్డి, రూ.1116, అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ మారెమ్మ ఆలయానికి ప్రహరీగోడ నిర్మాణానికి తోడ్పాటు అందిస్తున్న ప్రముఖులు జయచంద్రారెడ్డి, గిరి ధర్‌రెడ్డి, ఆంజినేయరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కేశవ రెడ్డి, ఎంపిటిసి నరసింహారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి నరసింహరెడ్డి, మాజీ సర్పం చ్‌లు రెడ్డప్పరెడ్డి, మస్తాన్‌రెడ్డి, మార్క్రిరి వారిపల్లె రెడ్డప్పరెడ్డి, పాల్గొన్నారు.

## పెట్రోలు బంకులో లావాదేవీల్లో నమ్మక ద్రోహం

కడప క్రైం, ఆగస్టు 18, ప్రభాతవార్త:

కడప నగరంలోని టుటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో గౌస్‌నగర్‌లోని ఓ పెట్రోలు బంకులో మేనేజర్‌గా పని చేసిన శివ నరసింహారెడ్డితో పాటు పంపు భాయ్స్‌గా పని చేస్తున్న నలుగురు లావాదేవీల్లో నమ్మక ద్రోహానికి పాల్పడినట్లు యజమాని నిస్సార్ అహ్మద్ గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు ఈ లావా దేవీల్లో దాదాపు రూ.7. 11 లక్షలను మేనేజర్, నలుగురు పంపు బాయ్స్ తమ యజమాని ఫోన్ నంబరుకు బదులుగా తమ వ్యక్తిగత ఫోన్ పే నంబర్లతో క్యూ ఆర్ కోడ్‌ను ఏర్పాటు చేసుకుని వాహనదారుల నుంచి తమ ఫోన్‌పేలలో డబ్బులు వేయించుకొని ఆ డబ్బును కాజేశారని పెట్రోలు బంకు యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కడప టుటౌన్ ఎస్సై నిస్సార్ అహ్మద్ తెలిపారు.

## జిఆర్‌టిస్కూల్‌లో స్కౌట్స్ విద్యార్థులకు క్యాంపు

మదనపల్లెక్రైం, ఆగస్టు 18 ప్రభాతవార్త :



మదనపల్లెలోని జిఆర్‌టి స్కూల్‌లో భారత్ స్కౌట్ విద్యార్థులకు ఐదురోజులు పాటు క్యాంపు నిర్వహిస్తున్నట్లు ట్రైనర్ చతుర్ధ చరణ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి శుక్రవారం డిఈఓ క్రిష్ణ, ఎంఇఓ ప్రభాకర్‌రెడ్డి, రాజగోపాల్‌లు స్కౌట్స్ అండ్ గైడ్ జెండాను ఎగురవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ పిల్లల్లో క్రమశిక్షణ భావం పెంపొందించుకోవాలని తెలిపారు. ఎంఈఓలు మాటా్ల్డుతూ క్రమశిక్షణ చిన్నప్పటి నుంచి అలవాటు చేసుకుంటే మంచి పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. కార్యక్రమంలో వీరితో పాటు చిత్తూరు జిల్లా ఏఎస్ఓసి కోటేశ్వర్‌రావు, కోర్స్ ఇన్స్‌స్పెక్టర్లు పణిభూషన్, హిమగిరి, స్కూల్ హెచ్ఎం పద్మారాణి, చంద్రశేఖర్, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

## తిరుమావళవన్ జన్మదిన వేడుకలు

మదనపల్లెక్రైం, ఆగస్టు 18 ప్రభాతవార్త :



వీసీకే పార్టీ జాతీయ అధ్యక్షులు చిదంబరం పార్లమెంటు సభ్యులు డాక్టర్ తోల్ తిరుమావళవన్ 61వ పుట్టినరోజు వేడుకలు మదనపల్లెలో ఘనంగా జరిగా యి. ఈ పుట్టినరోజు వేడుకలు వీసీకే పార్టీ, భారతీయ అంబేద్కర్ సేన పిటిఎం శివప్రసాద్, ప్రజాకవి పోతబోలు రెడ్డప్పల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్‌చేసి పలువురు పంచుకొన్నారు. పోతబోలు రెడ్డప్ప మాట్లాడుతూ ఉన్నత విద్యావంతుడైన తిరుమావళవన్ ప్రభుత్వ పోరెన్సిక్‌లో సైన్టి స్టుగా పని చేసేవారని ఉద్యోగానికి రాజీనామా చేసి పీడిత వర్గాలకు హక్కుల కోసం అలుపెరగి పోరాటాలు చేశారన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు వి.ముని వెంకటప్ప, ఉత్తన్న, సోమశేఖర్ వీసికే బాస్ నాయకులు నీరుగట్టి రమణ,సొన్నికంటి రెడ్డప్ప, మనోహర్‌రెడ్డి, జీవి.రమణ, రాయల్‌సూర్య, రవిశంకర్, నారాయణ, గంగాధర్, క్రిష్ణ, రెడ్డిప్రసాద్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్సుకు యూనిఫామ్ పంపిణీ

పీలేరు, ఆగస్టు 18ప్రభాతవార్తః



స్తానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సీడీపీఓ రాజమ్మ ఆధ్వర్యంలో గురువారం అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్సుకు యూనిఫామ్ చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్సుకు రెండు చీరలు చొప్పున స్త్రీ శిశు సంక్షేమ శాఖ తరఫున పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీలేరు, కలికిరి, కలకడ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## తహశీల్దారును సన్మానించిన కార్పెంటర్స్ అసోసియేషన్

పీలేరు, ఆగస్టు 18 ప్రభాతవార్తః



77 వ స్వాతంత్ర్యదినోత్సవం పురస్కరిం చుకుని ఉత్తమ సేవలు అందించిన తహశీల్దారు ధనుంజయలను మంత్రివర్యులు, అన్నమయ్య జిల్లా కలెక్టర్ కాకాని గోవర్ధన్‌రెడ్డి, గిరీషా చేతులు మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న సందర్భంగా కార్పెంటర్స్ అసోసియేషన్ సభ్యులు ఆధ్వర్యంలో తహశీల్దారు ధనుంజయలను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తహశీల్దారు పనితనాన్ని సేవలను గుర్తించి ఉత్తమ అవార్డు ఇవ్వడం శుభపరిణామని ఇంకా ఎన్నో అవార్డులు పొంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలియుగ దేవుని ఆశీసుస్సలు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.

## ఒప్పంద అధ్యాపకులు రెన్యువల్ కోసం దరఖాస్తులు ఆహ్వానం

పీలేరు, ఆగస్టు 18 ప్రభాతవార్తః

అన్నమయ్య జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2022-23 విద్యా సంవత్సరంలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులు 2023-24 విద్యా సంవత్సరానికి గాను తమ సర్వీసును రెన్యువల్ చేసుకోవాల్సిందిగా అన్నమయ్య ఐడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సుదాకర్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తులు ఆయా కళాశాల ప్రిన్సిపాల్ ద్వారా 20వ తేదీలోగా ఐడీ కళాశాల ప్రభుత్వ సంజయ్‌గాంధీ డిగ్రీ కళాశాలలో సమర్పించాలని కోరారు.

## చంద్రబాబుతోనే మహిళలకు భరోసా, భద్రత..

కడప వైద్యవిభాగం, ఆగస్టు 18, ప్రభాతవార్త:



కడప నగరంలోని 5వ డివిజన్‌లో, అశోక్‌నగర్ వీధుల్లో కడప టీడీపీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్ బాబు ఆదేశాల మేరకు మహిళలకు భవి ష్యత్తు గ్యారెంటీ మహాశక్తి అనే పథకాలతో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం తెదేపా వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సానపురెడ్డి రవిశంకర్‌రెడ్డి, 5వ డివిజన్ ఇన్‌ఛార్జి బండి జయశేఖర్‌లు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెదేపాను మమిళలు, ప్రజలు బ్రహ్మరథం పట్టి తప్పకుండా గెలిపిస్తారని సీఎంగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మహాశక్తిలో భాగంగా మహిళలకు భరోసా కల్పిస్తూ ఏడాదికి 3 ఉచిత సిలిండర్లను అలాగే తల్లికి వందనం పేరుతో ఎంత మంది కుటుంబంలో చదువుతున్నా 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 తమ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని మనమందరం తప్పకుండా చంద్రబాబునాయుడు నాయకత్వాన్ని బలపరిచి సైకిల్ గుర్తుకే ఓట్లు వేసి ఆదరించాలని తెలిపారు. కార్యక్రమంలో 5వ వార్డు ఇన్‌ఛార్జి జయశంకర్‌తో పాటు మహిళా నగర అధ్యక్షు రాలు మురికినాటి సునీత, నగర తెదేపా మహిళా ప్రధాన కార్యదర్శి వరద పార్వతి, 6వ డివిజన్ ఇన్‌ఛార్జి కిరణ్‌కుమార్ యాదవ్, 1వ డివిజన్ ఇన్‌ఛార్జి మురికినాటి అంజి, దేవా, బిందు పాల్గొన్నారు.


ఆర్.ఓ.సి. నెం. 1394/E1/2020 తేది : 18-08-2023

### మదనపల్లె పురపాలక సంఘం

### ఈ-ప్రొక్యూర్మెంట్ షార్టు టెండరు నోటీసు

మదనపల్లె పురపాలక సంఘము నందు క్రింద తెలిపిన పనులకు గాను ఈ-ప్రొక్యూర్మెంట్ ద్వారా Re- టెండర్లు ఆహ్వానించడమైనది

| వ.నెం. | Funds | Tender ID Nos | పనుల సంఖ్య | పని అంచనాల మొత్తము ECV |
|---|---|---|---|---|
| 1 | GGMP | 653810 654242 654298 654348 654370 654386 654404 654432 653813 654250 654299 654349 654371 654388 654405 654435 653816 654253 654311 654357 654373 654390 654408 654438 654035 654266 654320 654358 654374 654392 654410 654441 654049 654270 654321 654361 654375 654394 654412 654444 654062 654274 654338 654363 654378 654395 654418 654445 654067 654277 654342 654364 654380 654397 654422 654446 654098 654282 654343 654366 654381 654399 654425 654447 654208 654285 654345 654367 654384 654401 654428 654448 654219 654293 654347 654369 654385 654402, 654430 654449 | 80 | 279.87 లక్షలు |

పై పనులకు సంబంధించిన పూర్తి వివరముల కొరకు వారి e procurement market place నందు చూడవలెను మరియు ఆఫీసు పనివేళలలందు సంబంధిత అధికారులను సంప్రదించగలరు.

బిడ్ డ్యాకుమెంట్ డౌన్ లోడ్ చేసుకొనుటకు మొదలు తేది : 18.08.2023 11.00 AM

బిడ్ డ్యాకుమెంట్ డౌన్ లోడ్ చేసుకొనుటకు చివరి తేది : 22.08.2023 11.00 AM

బిడ్ డ్యాకుమెంట్ స్వీకరించుటకు చివరి తేది : 22.08.2023 11.15 AM

షరతులు : ఏ కారణము తెలుపకుండా టెండరును పాక్షికముగా కాని, పూర్తిగా కాని రద్దు పరచుటకు / నిరాకరించుటకు కమీషనరు వారికి పూర్తి అధికారములు కలవు

కమీషనర్, మదపల్లె పురపాలక సంఘము

## గీతాశ్రమం ఆస్తుల విషయంలో పదే పదే ఉల్లంఘనలు

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 17, ప్రభాతవార్త

స్థానిక ప్రొద్దుటూరులోని గీతా శ్రమం ఆస్తులకు సంబంధించి, ప్రధాన పత్రికలలో ప్రకటనలు లేకుండా రూములు వేలం వేయడం దుర్మార్గ మ ని, కరపత్రాలు పంపిణీ చేశామని స్థానిక దేవాదాయ శాఖ అధికారులు చెబుతున్నారని, గీతాశ్రమం రూముల లేదా ఆస్తులు సంబంధించిన వేలంలో పాల్గొనడానికి చాలామంది ఔత్సాహ కులు ఉన్నారని, ఈ విధంగా కేవలం కర పత్రాలు పంపిణీ ద్వారా వేలం వేయడం అంటే కొందరికి అధికారులు వత్తాసు పలుకుతున్నారని రాయల సీమ పరి రక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ కార్మిక సమాఖ్య ప్రొద్దుటూరు అధ్యక్షుడు అప్పపోగుల ఎల్లయ్యలు ఒక సంయుక్త ప్రకటనలో విమర్శించారు. ఎన్నో ఏళ్లుగా ప్రైవేట్ కళాశాలల యజ మానులు గీతశ్రమంలో తిష్ట వేశారని, గీతాశ్రమం లోపల ఆవరణలో ప్రైవేటు కళాశాల లకు స్థానం లేదని, 99 ఏళ్లకు ఒక వ్యక్తి లీజుకు రాయించుకున్న విషయాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నామని, ఇలాగే పోతే గీతాశ్రమం ఆస్తులు ఆయా ప్రైవేట్ కళాశాలలకు ధారాదత్తం చేసే విధంగా అధికారులు ప్రయత్నాలు మానుకోవాలని, జూని యర్ కళాశాలకు సంబంధించి ప్రైవేటు డిగ్రీ కళాశాలలకు సంబంధించి పలు రకాల విబంధనలు ఉన్నాయని, తప్పు పత్రాలు సమర్పించిన విషయంలో ఇప్పటికే డిగ్రీ కళాశాల యాజ మాన్యంపై కేసు నమోదు ఇంతకుముందే అయిందని, ఇప్పుడు వేలం పాటలో గదులు దక్కించుకున్న వ్యక్తి కూడా డిగ్రీ కళాశాలకు సంబంధించిన వ్యక్తి అని డిగ్రీ కళాశాల జూనియర్ కళాశాలలకు అసలు గ్రౌండ్ లు లేవని, కానీ ప్రస్తుతం ఉన్న గ్రౌండ్‌ను ఆయా కళాశాలలు తమవిగా అనుకుంటూ ఉన్నారనీ, పక్కనే ఉన్న నారాయణ స్కూల్ యాజ మాన్యం వారు కూడా గ్రౌండ్ను ఉపయోగించుకుంటూ ఉన్నారని, నారాయణ స్కూల్ వైపు ఉన్నటువంటి గేటును తక్షణం తొలగించి కాంపౌండ్ వాల్ నిర్మించాలని దేవాదాయ శాఖ అధికారులు ఈ విషయంలో తగిన విధంగా స్పందించి గీతాశ్రమం ఆస్తులను కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు.

## మతి స్థిమితం లేని వ్యక్తికి కటింగ్, స్నానం చేయించిన మే ఐహెల్ప్యూ ఫౌండేషన్

ప్రొద్దుటూరుఅర్బన్, ఆగస్టు 18, ప్రభాతవార్త



మేఐహెల్ప్యూ ఫౌండేషన్,కడప బీచ్వారి పల్లి అధ్యక్షులు, వల్లూరు బిజెపి నాయకులు, శ్రీ పుష్పగిరి క్షేత్ర ధర్మ పరిరక్షణ సేన సభ్యులు అయిన కూన ఈశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మతిస్థిమితం లేని వ్యక్తికి స్వయంగా కూన ఈశ్వర్ రెడ్డి,వారి సహచరులు కటింగ్ చేసి,స్నానం చేసి కొత్త బట్టలు తొడిగించారు. ఈ సందర్భంగా మేఐహెల్ప్యూ సభ్యులను పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో మేఐ హెల్ప్యూ సభ్యులు అమర్నాథ్ రెడ్డి, మహేష్ కుమార్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, శ్రీ జగన్మాత మారెమ్మ దేవాలయం సభ్యులు భాస్కర వరప్రసాద్, పుష్పగిరి క్షేత్ర ధర్మ పరిరక్షణ సేన సభ్యులు ఉదయ్ కుమార్ లు పాల్గొన్నారు.

## సాయిహర్షితను అభినందించిన కౌన్సిలర్ ఇర్ఫాన్‌బాష

ప్రొద్దుటూరు అర్బన్ ఆగస్టు 18, ప్రభాతవార్త



పేదరికంలోనూ ఎంతో కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని చేదించిన సాయి హర్షితను 13వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ఇర్ఫాన్ భాష శుక్రవారం 13వ వార్డులో నివాసముంటున్న డిప్యూటీ కలెక్టర్గా సెలెక్ట్ అయిన సాయి హర్షిత ఇంటికి వెళ్లి శాలువా కప్పి సన్మానించారు. కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణం మేదర వీధిలో నివాసం ఉంటున్న ఫ్రిజ్ మెకానిక్ వెంకట సుబ్బయ్య కుమార్తె డిప్యూటీ కలెక్టర్‌గా సెలెక్ట్ అవ్వడం అందరికీ స్ఫూర్తిని ఇస్తుందని ఇర్ఫాన్ భాష చెప్పారు. 13డిప్యూటీ కలెక్టర్ పోస్టులు ఉండగా అందులో సాయి హర్షిత సెలెక్ట్ కావడం ప్రొద్దుటూరు పట్టణానికి గర్వకారణం అని ఈ విషయం తెలిసిన ఆ ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరూ సాయి హర్షిత ఇంటికి వచ్చి మరీ అభినందించి వెళ్లడం ఎంతో సంతోషంగా ఉందని కౌన్సిలర్ చెప్పారు. సాయి హర్షితకు జగనన్న ఫీజుల విషయంలో తోడుగా నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా సాయి హర్షిత తండ్రి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తమకు ఫీజు రియం బర్స్మెంట్ ఇవ్వడంవల్లే మాకు చేదోడు అయ్యాడని, ముఖ్యమంత్రి మేలు ఎన్నటికీ మరువమని చెప్పుకొచ్చారు. ఎంతోమంది పేద పిల్లల పాలిట జగన్మో హన్ రెడ్డి దేవుడయ్యారని అన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా తాను ఈ వార్డులో పర్యటించినప్పుడు కూడా సాయి హర్షితతో మాట్లాడానని కచ్చితంగా ఉద్యోగం సాధిస్తానని సాయి హర్షిత చెప్పిన విధంగానే డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం పొందడం సాయి హర్షిత చదువుపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని కౌన్సిలర్ ఇర్ఫాన్ భాష అన్నారు.

## విద్యార్థులకు అతిథి భోజనం

గాలివీడు ఆగస్టు 18, ప్రభాతవార్త



మండలకేంద్రంలోని కస్తూరిభా పాఠశాలలో కీ.శే.మిట్టపల్లి పక్కీరారెడ్డి శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని విద్యార్థులకు అతిథి భోజనం ఏర్పాటు చేసినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ పరిపాలక సంఘం అధ్యక్షులుగా పనిచేసి నిత్యం ప్రజాసేవకై పాటుపడిన మహోన్నత వ్యక్తి పక్కీరారెడ్డి అని ఆయన సేవలను కొనియాడారు. దాతలు ముందుకొచ్చి పేద పిల్లలను దృష్టిలో పెట్టుకుని ఇలాంటి అతిథి భోజనాలు ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సింగిల్ విండో అధ్య క్షు లు మిట్టపల్లి వేదమూర్తి రెడ్డి, గోపి కృష్ణా రెడ్డి,వైస్సార్సీపీ నాయకులు సుబ్బారెడ్డి, ఆదినారాయణ రెడ్డి,కృష్ణారెడ్డి, బండి పరశురాం, గంగాధర్ నాయుడు, వినోద్‌నాయుడు, సూర్యనారాయణ, వైకాపాకార్యకర్తలు పాల్గొన్నారు.

## పాటోగ్రాఫర్ శివకు సత్కారం

కడప వైద్యవిభాగం, ఆగస్టు 18, ప్రభాతవార్త:



తనకు ఎంతో ఇష్టమైన ఫొటోగ్రఫీని నేర్చుకొని తన వంతుగా కడప నగరంలో శివ ఫొటో స్టూడియో స్థాపించి ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్న శివ ఎంతో అభినందనీయుడని ప్రముఖ కంటి వైద్య నిపుణులు డా.ఎస్ఎంబీ ఆసీఫ్ అన్నారు. శనివారం ప్రపంచ ఫొటోగ్రాఫిక్ దే సుభ సుంద ర్భంగా ముందస్తుగా శివ ఫొటో స్టూడియో అధినేతను ఘనంగా సత్కరించారు. ఆర్కే సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎస్ఎంబీ ఆసీఫ్, ఇండిపెండెంట్ కడప జిల్లా పస్టర్ల అధ్యక్షుడు రెవ డా.మల్లెం విజయభాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మనిషికి ప్రతి ఒక్కరికి ఫొటో ఎంతో అవసరమని అది అనుభవం గల ఫొటోగ్రాఫర్ తీస్తే అది ఎంతో అందంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఎన్నో సంక్షేమ పథకాలు ఏర్పాటు చేశారని అలాగే ఫొటో గ్రాఫర్లను ఆదుకునేలా ఒక సంక్షేమ పథకం ఏర్పాటు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆర్కే సంస్థ అధ్యక్షులు అబ్దుల్ రాయల్ కరీముల్లా, సైబుద్దీన్, నారాయణ పాల్గొన్నారు.

## నేడు విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు

దువ్వూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త:



మండల పరిధిలోని నీలాపురం గ్రామంలో శనివారం శ్రీసీతారామ అంకాళమ్మ, నల్లాలమ్మ దేవతా మూర్తుల విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. శనివారం యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, గోమాత, పూర్ణ హారతి, మంగళ హారతి, కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్య క్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. మండలంలోని ప్రజలు పాల్గొని విగ్రహ ప్రతిష్టను విజయవంతం చేయాలన్నారు.

## సాయి హర్షితకు సత్కారం

ప్రొద్దుటూరు ఆగస్టు 18, ప్రభాతవార్త



రాష్ట్రంలో గురువారం గ్రూప్ -1 పోటీ పరీక్షల ఫలితాలో ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన సాయి హర్షిత ఉత్తమ ఫలితాలను సాధించి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన సందర్భంగా తొగటవీర క్షత్రియ జిల్లా సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. స్థానిక తొగట వీర క్షత్రియ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బండారు సూర్యనారాయణ కుల పెద్దలు పల్లా శేషయ్య బండారు రఘు రామయ్య ఘనంగా సత్కరించారు. ఆర్థికంగా కుటుంబ పరిస్థితులు తెలుసుకొన్న సాయి హర్షిత కష్టపడి చదివి డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగానికి ఎంపిక రావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సాయి హర్షిత వీర క్షత్రియ కులంలో జన్మించడం మనందరి అదృష్టం అన్నారు. సాయి హర్షిత స్ఫూర్తిగా విద్యార్థులు కష్టపడి ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పల్లా శంకర్ నారాయణ, నాగమయ్య, ప్రకాష్ లక్ష్మీనారాయణ రాధాకృష్ణ పాల్గొన్నారు.

## పల్లె నిద్ర చేస్తా... పని చేయని అధికారులపై చర్యలు తీసుకుంటా

### సమీక్షా సమావేశంలో ఎలక్ట్రికల్ ఎస్ఇ రమణ

మైదుకూరు ఆగస్టు 18, ప్రభాతవార్త



పల్లెనిద్ర చేస్తానని ఎవరైనా అధికారులు పనిచేయలేదని నా దృష్టికి వస్తే వారి పైన చర్యలు తీసుకుంటానని ఎస్ ఈ రమణ అన్నారు. మైదుకూరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో శుక్రవారం మైదుకూరు విద్యుత్ డివిజన్లోని మైదుకూరు, కాజీపేట, చాపాడు, దువ్వూరు, పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన, బి కోడూరు, బద్వేల్, గోపవరం, బ్రహ్మంగారిమఠం, అట్లూరు మండలాల క్షేత్రస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మైదుకూరు డివిజన్ వ్యవ సాయానికి ప్రధానంగా ఉంటుందని. రైతుల విద్యుత్ సమస్యలపై స్పందించి సకా లంలో వారి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. విద్యుత్ బకాయిల వసుళ్ళపై దయ చూపించే స్థితిలో లేమని ఏ రోజుకు ఆ రోజు డబ్బులు చెల్లించి విద్యుత్ విక్రయించి వినియోగదారులకు పంపిణీ చేస్తున్నామన్నారు. కావున విద్యుత్ బకాయిల వసూళ్లపై ప్రాధాన్యతతో దృష్టి సాధించాలని అన్నారు. విద్యుత్ అంతరాయాలు అధికంగా ఉన్నాయని, లైన్లలో తిరగి సమస్యలను గుర్తించాలని ముందస్తు మరమ్మత్తులు చేసి అంత రాయలను అరికట్టి నిరంతర నాణ్యమైన విద్యుత్ అందించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉంటు, విద్యుత్ ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్షేత్రస్థాయి అధికారులు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవం తులు చేయాలని తెలిపారు.విద్యుత్ చౌర్యన్ని అరికట్టాలని అధికారులను ఆదేశించారు. వినియోగదారుడు తమ విద్యుత్ సమస్యలపై వచ్చినప్పుడు క్షేత్ర స్థాయిలోని సిబ్బంది, అధికారులు వారితో మమేకమై మర్యాద పూర్వకంగా ప్రవర్తిస్తూ వారి విద్యుత్ సమస్యలను పరిష్కరించి సంస్థపై ప్రజలలో సంతృప్తి కరస్థాయిని పెంచాలని తెలిపారు. సమావేశంలో మైదుకూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.వి రామిరెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఎఇలు, అకౌంట్స్ అధికా రులు లైన్ ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నారు.

## జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### జూనియర్ న్యాయమూర్తి కె.లత

నందలూరు, ఆగస్టు 17 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు ఆవరణంలో మండల లీగల్ సర్వీసెస్ కమిటి ఛైర్మన్, జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ నందలూరు, రాజంపేట కె.లత ఆధ్వర్యంలో సెప్టెంబరు నెల 9న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌కు సంబంధించి నందలూరు కోర్టు, రాజంపేట కోర్టు పరిధిలో గల పోలీసు అధికారులతో క్రైం మీటింగ్ నిర్వహించారు. ఈ క్రైం మీటింగ్ నందు సప్టెంబరు నెల 9న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌కు సంబంధించి రాజీపడదగిన క్రిమినల్ కేసులు పరిష్కరించాలని అధికారులకు తెలియజేశారు. అలాగే ఈ జాతీయ లోక్‌అదాలత్‌కు సంబంధించి ప్రతిరోజు ఫ్రీ లోక్‌అదాలత్ సిట్టింగ్స్ నిర్వహించబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట సిఐ నరసింహారావు, పెనగలూరు ఎస్ఐ సుబ్బారెడ్డి, పుల్లంపేట ఎస్ఐ రఘురాం, మన్నూరు ఎస్ఐ బత్స వత్సలం, చిట్వేలి ఎస్ఐ సుభాష్‌చంద్రబోస్, నందలూరు ఎఎస్ఐ శంకర్ నాయక్, కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి సమేత వీరభద్రాలయంలో రాహుకాల పూజలు

రాయచోటి టౌన్ ఆగస్టు 18, ప్రభాతవార్త



పట్టణంలోని భద్రకాళి సమేత వీర భద్ర స్వామి ఆలయంలో శుక్రవారం రాహుకాల పూజలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పోలంరెడ్డి విజయమ్మ ఆలయ ఈవో డివి రమణారెడ్డి ఆధ్వ ర్యంలో ప్రధాన అర్చకులు క్రిష్ణయ్య స్వామి, శ్రీభద్రకాళి అమ్మవారిని వివిధ రకాల పుష్పాలు, పట్టు వస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి, ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. రాయచోటి పట్టణంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాలకు చెందిన మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి భద్ర కాళి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించి భక్తి శ్రద్ధలతో రాహుకాల పూజలను చేపట్టారు. రావు కాల పూజల విశిష్టత గురించి అర్చకులు భక్తులకు తెలియజేసి తీర్థ ప్రసాదాలను అంద జేశారు.

## అనాథలకు దుప్పట్లు పంచిన మెగా అభిమానులు

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 18, ప్రభాతార్త



పద్మభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరం జీవి జన్మదిన వారోత్సవాలలో భాగంగా చిరంజీవి అభిమానులు గురు వారం రాత్రి 11 గంటలకు స్థానిక శివాలయం సెంటర్, మైదుకూరు రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్లో నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మెగా అభిమానులు,రామారావు, షరీఫ్ టైర్స్,మధు చిరురాయల్, చంద్రధర్, చెన్న రంగ,ఖాదర్ బాష, ఇమామ్, బాబు రావు,చెన్న రవి, రఘు,రాజు, సుబ్బారెడ్డి, సుబ్బారాయుడు, సుబ్ర మణ్యం, కేశవ, చిన్న, సాగర్, వంశీ(మెడికల్), చోటు, రాము, నంద మెగా శ్యామ్, పవన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన సేవలు అభినందనీయం

### వైస్‌ఎంపీపీ యదుభూషన్‌రెడ్డి

గాలివీడు ఆగస్టు 18, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యసేవలు అందివ్వడం అంభినంద నీయమని వైస్ ఎంపిపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం మండలకేంద్రంలో అమీన్ డిజిటల్ ఎక్స్ రే సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేదలు మెరుగైన వైద్య సేవలు పొందా లంటే సుదూర ప్రాంతాలకు వెళ్ళాల్సిన పని లేకుండా నిత్యం పల్లెప్రజలకు అందుబాటులో వుండేలా ఎక్స్ రే సెంటర్ ను ప్రారం భించడం అభినంద నీయమన్నారు. సమాజ సేవా కార్యక్రమాల్లో కూడా ఎప్పుడూ ముందుండే అమీన్ మెడికల్స్ వారి సేవలను అభినం దించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆవుల నాగ భూషణ రెడ్డి, మండల మైనారిటీ నాయకులు ఎస్.ఖాదర్ మొహిద్దీన్, పాల్గొన్నారు.

## విధ్వంసకర పాలనకు ముగింపు తప్పదు

### మండల టిడిపి అధ్యక్షులు భానుగోపాల్‌రాజు

వీరబల్లి ఆగస్టు 18, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని వీరబల్లి మండలం గురప్ప గారి పల్లె గ్రామ పంచాయతీలో టిడిపి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించడం జరిగింది. మొదట వీరనాగమ్మ తల్లి ఆలయంలో ప్రత్యే క పూజలు నిర్వహించారు. అనంతరము టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఎం. భానుగోపాల్ రాజు మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో వైసిపి విధ్వంసకర పాలనకు ముగింపు తప్పదని ఆయన పేర్కొన్నారు. అగమ్యగోచరంగా మారిన ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును చక్కదిద్దగల సత్తా ఒక్క చంద్రబాబు నాయుడు కె సాధ్యమని తెలియజేశారు. గొల్లవారిపల్లి, చిత్రజు గారి పల్లి , కాలవపల్లె, మద్దెల మాలపల్లె లలో ప్రతి ఇంటికి వెళ్లి తెలుగు దేశం ప్రభుత్వం ప్రతి మహిళకు, ప్రతి కుటుంబానికి అందించబోయే పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీరబల్లి మండల టిడిపి సీనియర్ నాయకులు సురేంద్ర రెడ్డి, మండల పార్టీ ఉపా ధ్యక్షుడు దుర్గం ఆంజనేయులు, గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభాకర్ నాయుడు , ఆంజనేయ రెడ్డి, ప్రసాద్ రాజు యూనిట్ ఇంచార్జ్ రెడ్డయ్య రాజు బూత్ కన్వి నర్లు నాగప్ప నాయుడు, సుధాకర, రామకృష్ణ రాజు, బీసీ నాయకులు గంగ య్య, సుబ్బరామ, సీతారామిరెడ్డి, వీరామృత నాయుడు, వేణుగోపాల్ నాయు డు, రామకృష్ణ నాయుడు, జనార్దన్ నాయుడు , వీరాంజలు నాయుడు, కేశవ రాజు, రామకృష్ణ నాయుడు ఎస్సీ నాయకులు చంద్రశేఖర్, రాజశేఖర్ , నాగ భూషణ, మల్లికార్జున, నాగరాజా, శేఖర్, రెడ్డయ్య, ఈశ్వరయ్య, వినయ్ పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరిస్తా

### ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి టౌన్ ఆగస్టు 18, ప్రభాతవార్త



అంగన్వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తానని రాయచోటి నియోజకవర్గం ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి హామీ ఇచ్చారు. రాయచోటి పట్టణం ఎస్ ఎన్ కాలనీలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లు హెల్పర్ల సంఘం సభ్యులు ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి డి భాగ్యలక్ష్మి ఉపాధ్యక్షురాలు పి బంగారు పాప పి ఖాజాబీ డి విజయమ్మ బి నాగ మణెమ్మ మరియు సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రామానుజులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిని కలిసి వారి సమస్యలు వివరించి వినతిపత్రం అందజేశారు ముఖ్యంగా ఎఫ్ ఆర్ ఎస్ వలన బాలిం తలు గర్భవతులుకు సంపూర్ణ పోషణ పంపిణీకి సాంకేతిక సమస్య ఉందని తెలియజేశారు ఈ విషయమై ఎమ్మెల్యే వెంటనే ఆర్జేడి పద్మజాతో ఫోన్లో మాట్లాడి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని ఆమెకు సూచించారు అంగనవాడీలకు సంక్షేమ పథకాలు అమలయ్యే విధంగా మినీ సెంటర్‌ను మెయిన్ సెంటర్లుగా జీతాల పెంపు జనాభా కనుగుణంగా అంగన్వాడి సెంటర్ల పెంపు హెల్పర్లకు ప్రమోషన్ వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరిత గతిన పరిష్కారం చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు

## రెండో వార్డు పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి

లక్కిరెడ్డిపల్లి ఆగస్టు 18, ప్రభాతవార్త



లక్కిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ లోని రెండో వార్డు పోలింగ్‌కు ఉప ఎన్నికల సందర్భంగా నేడు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో రెండో వార్డుకు సంబంధించి పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి చక్రినాయక్ తెలిపారు. నేడు ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని రెండు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు లెక్కింపు జరుగుతుందని ఐదు గంటలకు ఫలితాలు వెలుపడతాయని ఆయన తెలిపారు పోలింగ్ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు సిఐ వరప్రసాద్ ఆధ్వర్యంలో డీఎస్పీ సిఐ నలుగురు ఎస్సైలు 36 మంది పోలీసులు 10 స్పెషల్ డిపార్ట్మెంట్ పోలీసులు అందుబాటులో ఉన్నారని సిఐ వరప్రసాద్ తెలిపారు ఏది ఏమైనా ఉప ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తామని ఓటరు తమ ఓటు హక్కు ప్రశాంతంగా వినియోగించుకోవచ్చని సీఐ వంప్రసాద్ తెలిపారు.

## ప్రజల తాగునీటి కష్టాలు కనిపించవా? : సిపిఐ

లక్కిరెడ్డిపల్లె ఆగస్టు 18, ప్రభాతవార్త



మండలంలోని కాకుళరం గ్రామ పరిధిలోని కొత్త రాచపల్లి తాగునీటి సమస్య పరిష్కరించాలని సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఖాళీ బిందెలతో నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాల్ల శ్రీనివాసులు మాట్లాడుతూ రెండు నెలలుగా దాదాపు 60 కుటుంబాలు తాగడానికి నీళ్ల కోసం అవస్థలు పడుతుంటే కనీసం అధికారులు ఎవరు పట్టించుకోలేదని అప్పటికే ఉన్న చేతిపంపు బోర్లలో గంటల తరబడి కొట్టిన బిందెడు నీళ్ల రాకపోవడం వ్యవసాయం మరి కూలి పనులు మానుకొని ఎప్పుడు నీళ్లు వస్తాయి వ్యవసాయ బోర్లు దగ్గర ముసలి వాళ్లు ఆడవాళ్లు ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వారి తాగునీటి సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఇంజనీరింగ్ విద్యార్థులు కృషి పట్టుదలతో లక్ష్యం సాధించాలి

### రిసోర్సు పర్సన్ ప్రవీణ్‌కుమార్

రాయచోటి ఆగస్టు 18, ప్రభాతవార్త




ప్రస్తుత సమాజంలో ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థులు కృషి పట్టుదలతో ధనాత్మక ఆలోచన మంచి నడవడికతో అడుగులు వేసి అనుకున్న లక్ష్యం సాధించాలని ముఖ్య రిసోర్స్ పర్సన్ కార్పొరేట్ ట్రైనర్ ప్రవీణ్ కుమార్ కోరారు రాయచోటి పట్టణం శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం కమ్యూనికేషన్ మరియు సాఫ్ట్ స్కిల్స్ పై ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రవీణ్ కుమార్ హాజరై విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి తన జీవిత గమ్యాన్ని నిర్దేశించుకోవాలని గమ్యాన్ని చేరడానికి అంకిత భావం కృషి పట్టుదల ధనాత్మక ఆలోచన ఒత్తిడిని జయించడం అలాగే మంచి నడవడికతో అడుగులు వేసి విద్యార్థులు ఉన్నత స్థానాన్ని ఎదగాలని తల్లిదండ్రు లకు మంచి పేరు తేవాలని జీవితంలో ఉద్యోగంలో స్థిరపడాలని ఆయన కోరారు ఇంజనీరింగ్ విద్యార్థులకు కచ్చితంగా కమ్యూనికేషన్ స్కిల్స్ పాత్ర ఉద్యోగ అన్వేషణలో కీలకమని భావవ్యక్తీకరణ నైపుణ్య అభివృద్ధితో విషయాన్ని ఎదుటివారికి క్లుప్తంగా వివరణ ఇవ్వడంఆత్మన్యూనతా భావాన్ని తొలగించుకుని కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకుంటే విజయం మీ వెంటే ఉంటుందని అభిప్రాయపడ్డారు. శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ %వీ%.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో ఇంజనీరింగ్ మరియు పాలిటెక్నిక్ విద్యార్థులకు మోటివేషన్, కమ్యూనికేషన్ స్కిల్ ,అర్థమెటిక్ మరియు రీజనింగ్ అంశాలపై అందిస్తున్న ప్రత్యేక శిక్షణను కళాశాలలోని డిజిటల్ లైబ్రరీ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగ అవకాశాలను మెరుగు పరుచుకుని ఉన్నత స్థానాలు అందుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, అంకితభావంతో చదువుకుని లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ వివిధ విభాగాల అధిపతులు ,అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండవర్యాంకు సాధించిన భూమిరెడ్డి పావనిని అభినందించిన రెడ్యం సోదరులు

ఖాజీపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త



మైదుకూరు పట్టణానికి చెందిన భూమిరెడ్డి గంగయ్య, లక్ష్మీదేవి దంపతుల కుమార్తె రైతు బిడ్డ కుమారి భూమిరెడ్డి పావని గ్రూప్-1 లో రాష్ట్రంలో రెండవ ర్యాంకు సాధించి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికై ఇటు తల్లిదం డ్రులకు, అటు జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెట్టడం ఆనందదాయకమని ఏపీఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాక మాజీ కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, తెదేపా సీనియర్ నేత,కేసి కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మైదుకూరు పట్టణంలోని వారి స్వగృహంలో కుమారి భూమిరెడ్డి పావనిని పట్టు శాలువాతో, పూల మాలతో రెడ్యం సోదరులు ఘనంగా సన్మానించారు. అనం తరం వారి తల్లి దండ్రులను అభినందించారు. పావని గ్రూపు-1తో సంతృప్తి చెందకుండా సివిల్స్ లో కూడా మంచి ర్యాంకు సాధించాలని, ర్యాంక్ సాధన కోసం పట్టుదలతో కష్టించి చదవాలని రెడ్యం సోదరులు కోరారు. ఇది మన అందరికీ గర్వ కారణం అన్నారు. అనంతరం తిరుమల లడ్డును పావనితోపాటు ఆమె తల్లి దండ్రులకు రెడ్యం సోదరులు తినిపించారు.

## జిల్లాలో చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలి

### జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి

రాయచోటి ఆగస్టు 18, ప్రభాతవార్త



జిల్లాలో చిరుధాన్యాల ఉత్పత్తి, విస్తీర్ణ మును గణనీయంగా పెంచాలని వ్యవసాయ అధికారులను జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి సూచించారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్‌లోని స్పందన హాలులో జిల్లా వ్యవసాయ సలహా మండలి బోర్డు చైర్మన్ సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ. జిల్లాలో చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలని, వర్షభావ పరిస్థితుల్లో ఇస్తున్నటువంటి ప్రత్యామ్నాయ విత్తనాల లో చిరుధాన్యాలకు ప్రాధాన్యత కల్పించి సాగును పెంచాలని అధికారులకు సూచించారు. విత్తనాలు, పురుగుమందులు సకాలంలో రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సలహా మండలి సమావేశంలో లేవనెత్తిన సమస్యలన్నీ కూడా అధికారులు నోట్ చేసుకొని ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ రైతుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విస్తృత సేవలు అందివ్వాలన్నారు. ఖరీఫ్ సీజన్లో సాగుకు అవసరమైన అన్నిరకాల నాణ్యమైన ఎరువులు, విత్తనాలను రైతుభరోసా కేంద్రాల్లో రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి బి చంద్ర నాయక్ మాట్లాడుతూ.... జిల్లా యందు వేరుశనగ అక్కడక్కడ వాడుతుందని, రైతులు అప్రమత్తంగా ఉండి 2 శాతం యూరియా ద్రావణాన్ని పిచికారి చేసుకున్నట్లయితే కొన్ని రోజుల వరకు పంట వాడకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహాలు సభ్యులు భోదేశావళి, జిల్లా స్థాయి అధికారులు సహాయ వ్యవసాయ సంచాలకులు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి

వైవీయూ ఆగస్టు 18, ప్రభాతవార్త



బ్రిటీష్ పాలన నుండి భారత్‌ను విముక్తి చేసేందుకు నిర్వహించిన స్వాతంత్ర్య ఉద్యమంలో అలుపెరిగిన పోరాటం చేసిన నేతాజి సుభాష్ చంద్రబోస్ మహనీయుడని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య బి. ఆంజనేయ ప్రసాద్ అన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 78వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య బి. ఆంజనేయ ప్రసాద్ నేతాజీ పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వైస్ ఛాన్సలర్ ఆచార్య బి. ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తారన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతో చురుకైన పాత్ర పోషించి రాజీలేని పోరాటం చేశారన్నారు. నేతాజి చూపిన మార్గంలో యువతి పయనించాలన్నారు. ఆయన ఆశయాల సాధమే నిజమైన నివాళులన్నారు.నేతాజీ స్వాతంత్ర్యం కోసం తన రక్తం ధార పోసిన భారత స్వాతంత్ర సమరయోధు డని, నా భారత జాతి కోసం ఈ క్షణమే నా ప్రాణం అంకితం చేస్తున్నాను అని శపథం చేస్తూ ఉక్కు నరాలు బిగించి, ఇనుప కండరాలతో జైహింద్ అని నినదిస్తూ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న ధీరోదాత్తుడు నేతాజీ అని ఆయన పేర్కొన్నారు. 2021 నుండి ఆయన జయంతిని ప్రతి సంవత్సరం జనవరి 23న 'పరాక్రమ దివస్' జరుపుకుంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్ కుమార్ రెడ్డి,అదనపు పరీక్షా నియంత్రణ అధికారి డాక్టర్ ఇ.సి.సుప్రియ, సేవా పథక ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఉషా మాధురీ, రమాదేవి, నేషనల్ ఈవెంట్ కోఆర్డినేటర్ మనోహర్ రావ్, అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైవీయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షా ఫలితాలు విడుదల

వైవీయూ ఆగస్టు 18, ప్రభాతవార్త

యోగి వేమన విశ్వవిద్యాలయ పరిధి లోని డిగ్రీ కళాశాలల విద్యార్థుల 2, 4, 5, 6 సెమిస్టర్ల పరీక్ష ఫలితాలను వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ చింతా సుధాకర్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొ ఎన్ ఈశ్వర్ రెడ్డితో కలసి విడుదల చేశారు. 2వ సెమిస్టర్ లో 5,250 మంది విద్యార్థులు హాజరు కాగా 3,177 మంది ఉత్తీర్ణులయ్యారు. 60.51 శాతం లభించింది. 4వ సెమిస్టర్ పరీక్షల కు 9,041 మంది హాజరుకాగా 4,249 మంది పాసయ్యారు. 47.శాతం ఫలితాలు వచ్చాయన్నారు. 5వ సెమిస్టర్ 9810 మంది విద్యార్థులు కాగా 6387 మంది ఉత్తీర్ణులయ్యారని వివరించారు. 65.11శాతం ఫలితాలు లభించాయన్నారు. 6వ సెమిస్టర్‌కు 10, 142 మంది హాజరుకాగా 9,310 విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. 91.80 శాతం వచ్చిందన్నారు. ఈ ఫలితాలలో రెగ్యులర్, సప్లమెంటరీ విద్యార్థులు ఉన్నారని వివరించారు. కార్యక్రమంలో ప్రొ చంద్ర ఓబుల రెడ్డి, సహాయ పరీక్షల అధికారులు డా. ఆదినారాయణ రెడ్డి, డా. సుమిత్ర పాల్గొన్నారు

## మైదుకూరు ఆణిముత్యం పావనికి సన్మానం

మైదుకూరు ఆగస్టు 18, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ విడుదల చేసిన గ్రూప్ వన్ ఫలితాల్లో రెండవ ర్యాంక్ సాధించిన మైదుకూరుకు ఆణిముత్యం భూమిరెడ్డి గంగయ్య - లక్ష్మీదేవి దంపతుల సంతానం పావనిని వారి ఇంటికి వెళ్లి శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు మైదుకూరు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ మాచునూరు సుబ్బరాయుడు, ఆయన వెంట ఖాజీపేట బీజేపీ మండల అధ్యక్షురాలు పి.లక్ష్మీదేవి, మైదుకూరు మండల అధ్యక్షులు రామకృష్ణ, ముఖ్య నాయకులు పుల్లయ్య, కిషోర్ ఉన్నారు.

## మూడురోజుల్లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం : ఈవోపీఆర్డీ

వీరబల్లి ఆగస్టు 18, ప్రభాతవార్త



త్రాగునీటి సమస్యను త్వరిత గతిన పూర్తి చేసి ప్రజలకు త్రాగు నీరు అందిస్తామని రామచంద్రారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు శుక్రవారం ఆయన మండలంలోని గుర్రప్ప గారి పల్లి పంచాయతీ కురువపల్లెలో పర్యటించారు ఈ సందర్భంగా ప్రజలు తమ గ్రామంలో త్రాగునీటి సమస్య ఉందని తెలు పగా అక్కడి నుండే రోడ్ల మడుగు సిపిడబ్ల్యూఎస్ ఏఈ ని వివరణ కోరారు అందుకు ఏఈ పైప్ లైన్ లీకేజీ ఉందని మూడు రోజుల్లో పైప్లైన్ బాగు చేసి ప్రజలకు తాగునీరు ఇస్తామని తెలిపారు అన్నారు. తాత్కా లిక ముగా అక్కడే ఉన్న సింగల్ ఫేస్ స్కీమ్ ద్వారా ప్రజలకు మంచినీరు అందించారు. కార్య క్రమంలో ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి మల్లిక, వీరబల్లి పంచాయతీ కార్యదర్శి చంద్రుడు ఉన్నారు.

## రైతుఉత్పత్తిదారుల గోదాము నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి - పిడి ఆనంద్‌నాయక్



**రాజుపాళెం, ఆగష్టు18, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో రైతుఉత్పత్తిదారుల గోదాము నిర్మాణంనకు స్థలంను పరిశీలించి త్వరగా నిర్మాణం పూర్తి చేయాలని వెలుగు పథకసంచాలకులు, నియోజకవర్గపు ప్రత్యేక అధికారి ఆనంద్‌నాయక్ తెలిపారు. మండల కేంద్రంలోని మండల కార్యాలయాల సముదాయంలో శుక్రవారం రైతుఉత్పత్తిదారుల గోదాము నిర్మాణం విషయమై మండల ఉపాధ్యక్షులు వెలవలి నారాయణరెడ్డి, సిసి గౌస్, ఏపియం జయరాజు మండల రైతుసంఘం అధ్యక్షులు చంద్రశేఖరరెడ్డిలతో కలిసి పిడి.ఆనంద్‌నాయక్ చర్చించారు. మండల ఉపాధ్యక్షులు వెలవలి నారాయణరెడ్డి మాట్లాడుతూ వర్షాబావ పరిస్థితితో రైతులు కష్టాలు ఎదుర్కొంటున్నారు. సాగు నీరువిడుదల చేసి రైతును ఆదుకోవాలని కోరారు. కాలవలలో నీటి ప్రవాహాలకు అడ్డంకులుగా ఉన్న కంప.జంబును తొలగించి చివరి ఆయకట్టు వరకు నీరు అందించి పంటల సాగుకు ప్రభుత్వం చర్చలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు, గ్రామ సచివాలయాలో నిర్మాణదశలో ఉన్న ప్రభుత్వకార్యాలయాస్థితి,జగనన్న గృహనిర్మాణాలు వంటి వాటిపైన తాసిల్దార్ ఇందిరారాణి,ఎంపిడిఓ సయ్యదున్నీసాలతో చర్చించారు. వెలుగు కార్యాలం ఏపియం,జయరాజు మరియు సిబ్బందితో మహిళా సంఘాలు అభివృద్ధి, పనితీరు లక్ష్యాలుపైన సమీక్ష నిర్వహించారు.

## మున్సిపాలిటిలో రీసర్వే పక్కాగా జరగాలి

**రాష్ట్ర రీసర్వే స్పెషల్ ఆఫీసర్ సుబ్బారావు**



రాజంపేటలో రీసర్వేపై సమీక్షిస్తున్న రాష్ట్ర స్పెషల్ ఆఫీసర్ సుబ్బారావు

**రాజంపేట అర్బన్, ఆగస్టు 18 ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాలతో పాటు ప్రస్తుతం పట్టణ ప్రాంతాల్లో కూడా జరుగుతున్న జగనన్న శాశ్వత భూహక్కు చట్ట పథకాన్ని మున్సిపాలిటిల్లో పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర రీసర్వే పట్టణ స్పెషల్ ఆఫీసర్ సుబ్బారావు అన్నారు. శుక్రవారం రాజంపేట మున్సిపాలిటి పరిధిలో రీసర్వేపై ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రతి ఇంటిని పక్కాగా సర్వే చేయాలన్నారు. ప్రతి ఇంటికి ఓ నంబరు కేటాయించి పక్కాగా కొలతలు ఉండేలా చూడాలన్నారు. శాశ్వత ప్రాతిపదికన జరుగుతున్న ఈ సర్వేలో ఏ మాత్రం తేడా ఉన్నా భవిష్యత్తులో ఇబ్బందులు పడాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సర్వే పురోగతిపై వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరి, విఆర్ఓ, ప్లానింగ్ సెక్రటరిలతో సమీక్ష నిర్వహించారు. శాశ్వత రీసర్వే లక్ష్యాలను దిశ నిర్దేశం చేశారు. ఈ సర్వే కోసం పక్కాగా డాక్యుమెంట్లను తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఇవన్ని రీసర్వేలో కీలకమవుతాయన్న విషయాన్ని స్పష్టంగా గుర్తించుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ శేషఫణి, డిఇ ఈశ్వర్‌రెడ్డి, టౌనుప్లానింగ్ అధికారి రత్నాకర్‌లు పాల్గొన్నారు. అనంతరం మున్సిపాలిటి పరిధిలో రీసర్వేపై మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డితో చర్చించారు.

## ముఖం చాటేసిన వరుణ దేవుడు..

**- నిలువునా ఎండుతున్న వేరుశనగ**

**- ఆందోళనలో రైతులు**

**తంబళ్లపల్లె, ఆగస్టు 18, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలంలో వరుణదేవుడు మరోసారి ముఖం చాటేసి రైతులపై కన్నెర్ర చేయడంతో రైతులకు కళ్లెదుటే కరవు ఛాయలు కానవస్తున్నాయి. ఖరీఫ్‌లో వేసిన అరకొర వేరుశనగ పంట నిట్ట నిలువునా ఎండి రైతులను వర్షం మరోసారి మోసం చేసింది. తంబళ్లపల్లె మండలంలో సుమారు 8 హెక్టార్ల వేరుశనగ ఆయకట్టులో గత 4, 5 ఏళ్లుగా రైతులు కనీసం 3వేల హెక్టార్ల వేరుశనగ పంట వేసిన దాఖలాలు లేవు. గత కొంత కాలంగా వేరుశనగ పంట నష్టాలతో స్థానిక రైతులు వేరుశనగ పంట సాగుపై ఆసక్తి లేక విధి లేని పరిస్థితుల్లో ఉపాధి హామీ కూలీ పనులకు మరికొన్ని ప్రాంతాల్లో బెంగళూరులో దినసరి కూలీలుగా మారిపోయారు. ఈ ఏడాది ఖరీఫ్ వేరుశనగ పంటతో అయినా నష్టాల బాట నుంచి బయట పడదామని రైతులు మరో మారు తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి అప్పులు చేసి మరీ వేరుశనగ పంట వేశారు. పంట సాగుకు ఎకరాకు రూ.12వేలు వరకు ఖర్చు చేశారు. పొలం దున్నకం, విత్తన కాయలు కలుపుతీత వరకు కూలీల ఖర్చులు చేశారు. పంట చేతికి వస్తుందని గంపెడు ఆశతో రైతులు ఆశల పల్లకిలో ఊరేగుతుండగా సకాలంలో వర్షాలు కురవలేదు. నెల రోజుల నుంచి వర్షం రాక కోసం రైతులు ఆకాశం వైపు ఎదురుచూసి మరోమారు మోసపోయాయమని ఆందోళన చెందుతున్నారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఖరీఫ్ వేరుశనగ సాగు పెరిగింది. మండలంలోని బాలిరెడ్డిగారిపల్లి, కోసువారిపల్లి, మర్రిమాకులపల్లి, కన్నెమడుగు, ఎద్దులవారిపల్లె, తంబళ్లపల్లె, రేణుమాకులపల్లి, కోటకొండ, గోపిదిన్నె, గుండ్లపల్లి పంచాయతీలలో కొంత మేర వేరుశనగ రైతులు సాగు చేశారు. వేరుశనగ పంట చేతికి వస్తే అప్పులు తీరి పశుగ్రాసంతో పాల ఉత్పత్తితో అయినా కుటుంబాలు నెట్టుకురావచ్చని రైతులు కోటి ఆశలు పెట్టుకున్నారు. వర్షాభావం ఏర్పడి వేరుశనగ పంట చేతికి వస్తే అప్పులు తీరి పశుగ్రాసంతో పాల ఉత్పత్తితో అయినా కుటుంబాలు నెట్టుకురావచ్చని ఐతులు కోటి ఆశలు పెట్టుకున్నారు. వర్షాభావం ఏర్పడి వేరుశనగ పంట చేతికి రాకపోతే షరా మామూలుగా రైతులు ఉపాధి హామీ కూలీలు, బెంగలూరు వలస కూలీలుగా మారక తప్పదు. పంట సాగు కోసం అప్పులు చేసి పంట వేస్తే కనీసం విత్తన కాయలు కూడా పండే సూచన లేకపోగా కనీసం పశుగ్రాస కూడా దక్కే సూచనలు కానరాలేదు. ప్రభుత్వం వేరువనగ రైతులు కష్టాలను గమనించి వారిని ఆర్థికంగా ఆదుకొని సబ్సిడీతో పశుగ్రాసం పంపిణీ చేయకపోతే కనీసం పాడి రైతుల పరిస్థితి దయనీయంగా మారే సూచనలు కానవస్తున్నాయి.

## సిఎంను కలిసిన మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి

**రాజంపేట అర్బన్, ఆగస్టు 18 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని రాజంపేట మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి సిఎం క్యాంపు కార్యాలయంలో కలిశారు. తన కుమారుడు పోలా సాయివైభవ్‌రెడ్డి వివాహానికి ఆహ్వానిస్తూ వివాహ పత్రికను సిఎంకు అందజేశారు. అలాగే రాజంపేట మున్సిపాలిటిలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి నిధుల మంజూరు విషయాన్ని సిఎం దృష్టికి తీసుకుపోయారు. పోలా వెంట బెరైటీస్ మైనింగ్ కాంట్రాక్టర్ ఆకేపాటి విక్రమ్‌రెడ్డి, పోలా సాయివైభవ్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## ఎంపిడిఒగా ఎంపికైన వైబిఎన్‌పల్లె యువతి

**రాజంపేట అర్బన్, ఆగస్టు 18 ప్రభాతవార్త**



రాజంపేట మండలం ఎగువ బసినాయుడు గారిపల్లెకు చెందిన పోతుగుంట జయశ్రీ గ్రూప్-1 ఫలితాల్లో ర్యాంకు సాధించి ఎంపిడిఒగా ఎంపికయ్యారు. జయశ్రీ సివిల్స్ పోటీ పరీక్షల కోసం డిల్లీలో శిక్షణ పొందారు. సివిల్స్ లక్ష్యంగా ఒకవైపు శిక్షణ తీసుకుంటూనే మరోవైపు గ్రూప్-1 పరీక్షల్లో ప్రతిభ చాటి ఎంపిడిఒ పోస్టుకు ఎంపికయ్యారు. జయశ్రీ తండ్రి పోతుగుంట నాగేశ్వర్‌నాయుడు బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యునిగా, చిన్నాన్న అసెంబ్లి కన్వీనర్‌గా పోతుగుంట రమేష్‌నాయుడు సుపరిచితులే. తన లక్ష్యం సివిల్స్ అని ఈ సందర్భంగా జయశ్రీ పేర్కొన్నారు. ఎంపిడిఒగా గ్రామీణాభివృద్ధిలో ప్రజలకు సేవ చేసేందుకు మంచి అవకాశం లభించిందని పేర్కొన్నారు.

## ఏకాగ్రతకు మూలం ధ్యానం

**పోరుమామిళ్ళ రూరల్, ఆగస్టు 18ప్రభాతవార్త:**



కాశినాయన మండలంలోని రెడ్డికొట్టాల ప్రాథమిక పాఠశాలలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యువాచార్య చందులూరి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో యోగా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో యోగా ఎంతో దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థులకు ప్రాణాయామం, ధ్యానం గురించి వివరించి సాధన చేయించారు. తమ జవితాల్లో దైనందిన కార్యక్రమాల్లో క్రమశిక్షణను అలవరించి బంగారు భవిష్యత్‌కు బాట వేయడంలో యోగా ప్రముఖ పాత్ర వహిస్తుందని తెలిపారు. ధ్యానం ద్వారా ఏకాగ్రత పెరుగుతుందని, రుగ్మతల నుండి విముక్తి కాగలరని తద్వారా విద్యలో బాగా రాణించగలరన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతినిత్యం యోగా సాధన చేస్తే దేశం అభ్యుదయ మార్గంలో పయనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్, ఉపాధ్యాయులు వాకా చంద్రశేఖర్, మహేష్‌కుమార్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నివర్గాల ప్రజల సంక్షేమమే తెలుగుదేశం ధ్యేయం

**టిడిపి గ్రామీణ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య**



**రాజంపేట అర్బన్, ఆగస్టు 18 ప్రభాతవార్త**

అన్నివర్గాల ప్రజల సంక్షేమమే తెలుగుదేశంపార్టీ లక్ష్యమని, అందరికి న్యాయం చేయడమే పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ముఖ్య ఉద్దేశ్యమని పార్టీ రాజంపేట మండల గ్రామీణ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్యనాయుడు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని శేషన్నగారిపల్లె, చిన్నిల్లుగారిపల్లె, హరిజనవాడల్లో ఇంటింటికి తెలుగుదేశంపార్టీ నాయకులు వెళ్లి మహాశక్తి, తల్లికి వందనం, దీపం పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత పథకం, బిసిలకు రక్షణ చట్టం లాంటి పథకాలకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందజేసి పార్టీ పథకాల అమలు గురించి వివరించారు. టిడిపిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతిఒక్కరు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ కోనంకి మల్లికార్జున, కె.రంగయ్యనాయుడు, కె.బాలాజి, ఎల్.ప్రసాద్, వై.హరిప్రసాద్, గంపల సుబ్బరాయుడు, ఓబిలి మల్లికార్జునరెడ్డి, కోనంకి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

రక్షణ చట్టాన్ని అమలు చేస్తామన్నారు. ఇటీవల చంద్రబాబు పర్యటనలో చిత్తూరు జిల్లాలో 285 మంది తెదేపా కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడం దారుణ మన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే తెదేపా నాయకులను ఇబ్బంది పెట్టిన వారిని వదిలేది లేదన్నారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తెదేపాను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు బోరెడ్డి వెంకటరమణారెడ్డి, సంజీవ్‌రెడ్డి, రాంబాబు, రమణయ్య, తాహిర్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపాక చెన్నకేశవస్వామికి వెండి కాసుల హారం వితరణ చేసిన తోట శ్రీనివాస్

**రాజంపేట అర్బన్, ఆగస్టు 18 ప్రభాతవార్త**



పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమయ్య జన్మస్థలిలోని శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామికి ఎపి న్యాయవృత్తిదారుల సంఘం అధ్యక్షుడు తోట శ్రీనివాస్ ధీరజ్ వెండికాసుల పేరును శుక్రవారం వితరణ చేశారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ బాలాజి, అర్చకులు నరేష్‌కు ఆలయంలో ఈ వెండి హారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ దేవాలయాల అభివృద్ధికి ప్రతి హిందువు పాటుపడాలని, సనాతన ధర్మాన్ని సంరక్షించుకోవాల్సిన బాధ్యత కూడా ప్రతిఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.

## అంగన్వాడి సిబ్బందికి యూనిఫాం పంపిణీ



**చిట్వేలి, ఆగస్టు 18 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం అందించిన యూనిఫాంను అంగన్వాడి వర్కర్‌లు, హెల్పర్లకు శుక్రవారం పంపిణీ చేసినట్లు చిట్వేలి ప్రాజెక్టు సిడిపిఒ రాజేశ్వరి పత్రికా ప్రటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రతియేటా అందించే యూనిఫాంలో భాగంగా ఈ యేడాదికి ప్రాజెక్టు పరిధిలోని వర్కర్‌లకు, హెల్పర్లకు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. సిబ్బంది యూనిఫాం ధరించి అంకిత భావంతో విధులకు హాజరు కావాలని ఆమె అన్నారు. గ్రామస్థాయిలో గర్భిణీలు ఐదు సంవత్సరాల లోపు పిల్లల పూర్తి బాధ్యత అంగన్వాడి సిబ్బందిదేనని సిడిపిఒ రాజేశ్వరి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్-1 సూపర్‌వైజర్ విశాలాక్షి, గ్రేడ్-2 సూపర్‌వైజర్ సురేఖరాణి, అంగన్వాడి వర్కర్‌లు, హెల్పర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ విజిలెన్సు మానిటరింగ్ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న పాలకుంట శ్రీనివాసులు

**పీలేరు, ఆగస్టు 18 ప్రభాతవార్తః**

కలకడ మండలంలో స్థానిక తహశీల్దారు కార్యాలయంలో గురువారం ఎస్సీ, ఎస్టీ విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం తహశీల్దారు ప్రదీప్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో బాస్ కోకన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్ర బ్యాంకులో రైతులు క్రాప్‌లోను తీసుకుని సంవత్సరం తరువాత రెన్యువల్ చేయాలని రైతులు బ్యాంకుకు వెళితే సదరు బ్యాంకు మేనేజరు, సిబ్బంది వడ్డీ కట్టి ంచుకోకుండా తీసుకున్న లోన్‌తో సహా వడ్డీ కట్టాలని దళితగిరిజన రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. రెన్యువల్ చేయించు కోవాలంటే దళారికి రూ.6వేలు చెల్లించి చేయించుకోవడం బాధాకరమని విచా రం వ్యక్తం చేశారు. ఈవిషయమై బ్యాంకు మేనేజరును సంప్రదించగా ఇకపై ఆదళారిని బ్యాంకుకు రానివ్వమని తెలిపారు. మండల పరిధిలో భూ పంపిణీలో రెండు పంచాయతీల్లో 11మందిని ఎంపిక చేయడం చాలా బాధాకర విషయం అని మండల పరిధిలో ఎంత మంది దళిత గిరిజనులు ప్రజలు సెంటు భూమి లేక ఇబ్బందులు పడుతుంటే రెవెన్యూ అధికారులకు సెంటు భూమి లేని నిరు పేదలు కనపించరా అని ప్రశ్నించారు. మ ండల పరిధిలోని అంబేద్కర్ విగ్ర హానికి, అంబేద్కర్ భవానికి స్థలం కేటాయించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ పరమేశ్వరరెడ్డి, మండలంలో పలు ప్రభుత్వశాఖల అధికారులు ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

## డిఎస్పీగా ఎంపికైన శ్రీనివాసులను సన్మానించిన డిఎస్పీ వంశీధర్ గౌడ్



**బద్వేలు అర్బన్, ఆగస్టు 18 ప్రభాతవార్త :**

గ్రూప్‌వన్ పరీక్ష ఫలితాలలో గోపవరం మండలానికి చెందిన పల్లెం శ్రీనివాసులను శుక్రవారం బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో డిఎస్పి వంశీధర్ గౌడ్, సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై కత్తి వెంకటరమణలు వారిని ఆహ్వానించి ఘనంగా శాలవ పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు, ఈ సందర్భంగా డిఎస్పి వంశీధర్ గౌడ్ మాట్లాడుతూ ఈ ప్రాంతవాసి గ్రూప్ వన్ పరీక్ష ఫలితాలలో ఉత్తీర్ణత సాధించి విజేతగా నిలిచడం అభినందనీయమన్నారు, డీఎస్పీగా బాధ్యతలు చేయబడుతున్న శ్రీనివాసులు ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించేలా కృషి చేయాలని కోరుతున్నామన్నారు, డీఎస్పీగా ఎంపికైన పల్లం శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రూప్ వన్ పరీక్ష ఫలితాలలో డీఎస్పీగా ఎంపిక కావడం ఎంతో సంతోషదాయకంగా ఉందన్నారు. విధి నిర్వహణలో తాము ప్రజాసమస్యలను తెలుసుకొని ప్రజల సమస్యల పరిష్కరించే విధంగా తము ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు, తనను డి.ఎస్.పి ఆహ్వానించి సత్కరించడం అభినందనలు తెలియజేయడం ఎంతో అభినందనీయమన్నారు, ఈ కార్యక్రమంలో సి.ఐ. వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పుల్లంపేటలో బస్సుషెల్టర్ పునరుద్దరణకు ఛైర్మన్ హామీ

**పుల్లంపేట, ఆగస్టు 18 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన పుల్లంపేటలో శిథిలావస్థకు చేరిన బస్సుషెల్టర్ పునరుద్ధరణకు ఎపిఎస్ ఆర్‌టిసి ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి హామీ ఇచ్చినట్లు ఎస్‌సి కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మడగలం శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఉదయం కడప తనఛాంబర్‌లో కలిసి పుల్లంపేటలో కర్నూలు - చెన్నై, నంద్యాల - చెన్నై, కడప - చెన్నై వంటి లగ్జరి, సూపర్ ఎక్స్‌ప్రెస్‌లను రిక్వెస్ట్ స్టాపింగ్‌లకు అనుమతించాలని మడగలం శ్రీనివాసులు ఛైర్మన్‌ను కోరారు. పుల్లంపేట నుంచి తిరుపతి, చెన్నై తదితర ప్రాంతాలకు వెళ్లాలంటే తిరిగి తిరుపతి నుంచి పుల్లంపేటకు రావాలన్నా రాత్రి ఈ సమయంలో సిబ్బంది ప్రయాణికులను ఇబ్బంది పెడుతున్నారని, కాబట్టి స్టాపింగ్ ఉంటే అనుకూలంగా ఉంటుందని మడగలం వివరించారు. ఇందుకు స్పందించిన ఆయన వెంటనే ఈ విషయాన్ని సంబంధిత ఆర్‌టిసి అధికారులకు బస్సులను నిలిపేందుకు ఆదేశాలను జారీ చేశారు. అలాగే పుల్లంపేట గ్రామంలో ఉన్న ఆర్‌టిసి బస్సుషెల్టర్ శిథిలావస్థకు చేరుకోవడంతో దానిని పునరుద్ధరించాలని కూడా మడగలం శ్రీనివాసులు ఆర్‌టిసి ఛైర్మన్‌ను కోరారు. వెంటనే స్పందించిన ఆయన తన సొంత నిధులతో బస్సుషెల్టర్‌ను పునరుద్ధరించి పూర్వ వైభవంగా ఉండేందుకు నిర్మిస్తామని మడగలంకు హామీ ఇచ్చారు.

## ప్రేమ పేరుతో యువతిని మోసం చేసిన గ్రామ వాలంటీర్ అరెస్ట్

**కాశినాయన, ఆగస్టు 18ప్రభాతవార్త:**

గ్రామ వాలంటీర్ ఓ యువతిని ప్రేమపేరుతో నమ్మించి మోసం చేశాడు. పెళ్లి అంటే ముఖంతిప్పేసుకుంటున్నాడు. పెళ్లి చేసుకోమంటే ససేమిరా అంటున్నాడు. గ్రామ వాలంటీర్ అగ్రకులానికి చెందిన వ్యక్తి కావడంతో తనకు న్యాయం జరగడం లేదని దళిత వర్గానికి చెందిన బాధిత యువతి వెల్లడించింది. తమకు న్యాయం చేయాలని కన్నీరు పెట్టుకుంది. కాశినాయన మండలం ఆకుల నారాయణ పల్లి గ్రామానికి చెందిన వాలంటీర్ అదే గ్రామానికి చెందిన ఓ యువతిని మూడు సంవత్సరాలు ప్రేమించి పెళ్లి కోఅనేసరికి కులం అడ్డువచ్చింది నువ్వు దళితురాలివి నేను నిన్ను పెళ్లి చేసుకోను అని చెప్పి కుటుంబ సభ్యులతో కలిసి పరారయ్యాడు. బాధిత యువతి నర్సాపురం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. శుక్రవారం ముద్దాయి వాలంటీర్‌ను డిఎస్పీ వంశీధర్ గౌడ్ అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్‌ఐ హరిప్రసాద్ తెలిపారు.

## పరుగు పందెంలో పీలేరు చిన్నోడు సిద్దార్థ

**పీలేరు, ఆగస్టు 18ప్రభాతవార్తః**



తల్లిదండ్రులు ఎల్లప్పుడు తమ కుమా రులు వారి ఇంటి పేరును నిలబెట్టాలని కోరుకుంటారు, అలాంటిది గుర్రం తన ఇంటి పేరు అయినా సిద్దార్థ పీలేరు మండలం దొడ్డిపల్లె పంచాయతీకి చెందినవాడు, ప్రస్తుతం మదనపల్లె జవహర్ నవోదయ విద్యాలయంలో 11వ తరగతి ఎంపీసీ గ్రూపు చదువుతున్నాడు. నవోదయ విద్యాలయ సమితి దక్షిణ భారత స్థాయిలో ఇటీవల జరిగిన స్పోర్ట్సు అండ్ గేమ్స్ పోటీలలో పాల్గొని 100 మీటర్లు, 200 మీటర్లు పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించాడు. ఆగస్టు 24, 25,26 తేదీలలో గుజరాత్ రాష్ట్రం నడియాడ్‌లో జాతీయ స్థాయిలో రాణిస్తున్నందున మొదటి కారకులు తన వ్యాయామ ఉపాధ్యాయులు సురేంద్రరెడ్డి శిక్షణలోనే తాను జాతీయ స్థాయి పోటీలకు శిక్షణ తీసుకుంటున్నట్లు తెలిపారు. గుర్రం సిద్దార్థ పరుగు పందెంలో పాల్గొంటే పోటీదారులు వెనుకాల అందనంత దూరంలో ఉంటారు. ఇలా తన ఇంటిపేరు గుర్రం అయినందున రేసు గుర్రంలాగా దూసుకుపోతూ తన ఇంటి పేరుకు సార్థకత చేసినందుకు సిద్దార్థ తల్లిదండ్రులు ఎంతో సంతోషిస్తున్నారు. గుర్రం సిద్దార్థ తండ్రి గుర్రం నారాయణ గత 25 సంవత్సరాలు దళిత ఉద్యమ నేతగా సామాజిక కార్యకర్తగా పని చేస్తున్నారు, తల్లి వనజాక్షి ప్రథమ చికిత్స కేంద్రం నిర్వహిస్తున్నారు.

## అమ్మా, నానల ఆశయమే నన్ను పతాకదశకు చేర్చింది

**కష్టపడి, ఇష్టపడి చదివితే విజయం తథ్యం**

**గ్రూప్ -1లో విజయం సాధించిన ఆయేషా**

**మదనపల్లెక్రైం, ఆగస్టు 18 ప్రభాతవార్త :**



మదనపల్లెలో మెరిసిన విద్యాకుసుమం...కష్టపడి చదివి సివిల్ సాధించాలన్న లక్ష్యంతో కష్టపడి చదివింది. ఓటమికి కుంగిపోకుండా ప్రయత్నించి సివిల్స్‌కు ఎంపికైంది. మదనపల్లెలోని ఈశ్వరమ్మకాలనీకి చెందిన "ఆయేషా" డిప్యూటి కలెక్టర్‌గా ఎంపికయ్యారు. తన తల్లిదండ్రులు షేక్ అహ్మద్‌బాషా, గౌసియాబేగంల ఒక్కగానొక్క కుమార్తె, ఈమె విద్యాభ్యాసం పదవ తరగతి వరకు మదనపల్లెలో సాగింది. ఇంటర్‌మీడియట్ తిరుపతి, తమిళనాడు రాష్ట్రం తంజావూరులో బీటెక్ పూర్తి చేసింది. అయితే తల్లిదండ్రుల ప్రోత్సాహంతో 2019లో సివిల్స్‌కు సాధన చేస్తూ గ్రూప్స్ ఇంటర్వ్యూ దశ వరకు వెళ్ళి విఫలమైంది. దీంతో ఓటమికి కుంగిపోకుండా తండ్రి స్థిరాస్తి వ్యాపారి, తల్లి సాధారణ గృహిణి కావడం తన కుమార్తె అనుకొన్న లక్ష్యం సాధించాలని దృఢనిచ్చయంతో కుమార్తెకు ధైర్యం చెప్పి ముందుకు వెళ్ళనిచ్చారు. తల్లిదండ్రుల సహకారం, ఐఆర్ఎస్ యాదిగిరి సలహాలతో కష్టపడి, ఇష్టపడి చదివి డిప్యూటి కలెక్టర్‌గా ఎంపికయ్యారు. సివిల్స్ రాసికలెక్టర్ కావాలన్నదే తన లక్ష్యమని తెలిపారు. పట్టుదలతో పాటు ఓపిక ఉండాలని తెలిపారు.

**పేద కుటుంబలో పుట్టి డిప్యూటికలెక్టర్ అయ్యింది :**

అమ్మానాన్న ఆశయమే తనను డిప్యూటి కలెక్టర్ అయ్యేలా చేసిందని గ్రూప్-1 పరీక్షల్లో డిప్యూటి కలెక్టర్‌గా విజయం సాధించిన ఆయేషా తెలిపారు. షేక్ అహ్మద్, గౌసియా బేగంల కుమార్తె షేక్ అయేషా పేద కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులు చదివినట్లు తెలిపారు. అమ్మానాన ఆశయ సాధన కోసం పేద మధ్య తరగతి ప్రజల కష్టాలను తీర్చడానికి తాను నిజాయితీగా పనిచేస్తానని పేర్కొన్నారు.

## నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభం

**బి.మఠం, ఆగస్టు 18 ప్రభాతవార్త :**



బ్రహ్మంగారిమఠం శ్రీ మహాయోగి వేమారెడ్డి నిత్య అన్నధాన సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నూతన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించారు, దాతలైన కేశవాపురం గ్రామంనకు చెందిన బొగ్గుల ఈశ్వర్ రెడ్డి అయన సతీమణి ప్రారంభించారు. 2వేల లీటర్ల సామర్థ్యంతో 24గంటలు ప్రజలకు అందుబాటులో మినరల్ వాటర్ తో పాటు తక్కువ ధరకే కూల్ వాటర్ లభిస్తుందని తెలిపారు. 5రూపాయల కాయిన్ బాక్స్ ద్వారా 24గంటలు నీళ్ల అందుబాటులో ఉంటాయని అన్నారు.

## ఖర్చులేని ఆరోగ్యసేవలను సద్వినియోగం చేసుకోండి

**పీలేరు, ఆగస్టు 18 ప్రభాతవార్తః**



ప్రజలకు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మంచి అలవాట్లపై అవగాహన కలిగి ఉంటే వ్యాధులు సోకని వ్యక్తి జీవన సమాజంలో సాధ్యని హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య అన్నారు. శుక్రవారం తలపుల పీహెచ్‌సీ ప్రధాన వైద్యాధికారి రమేష్‌రెడ్డి ఆదేశాలపై బోదుమల్లువారిపల్లె పరిసర ప్రాంతాల్లో ఇటుకలు తయారీ చేయు కూలీలకు పలు ఆరోగ్య సమస్యలపై ఆరోగ్య బందం అవగాహన కల్పించారు. స్థల మార్పిడి, జీవన విధానంలో భాగంగా పిల్లలు, పెద్దలు అసౌకర్యాల మధ్య జీవిస్తున్న కూలీలు జాగ్రత్తలు వహించాలన్నారు, పాముకాటు ప్రమాదాల నుంచి రక్షణ కొరకు వెలుతురు ఉన్న ప్రాంతాల్లో నిద్రించాలన్నారు. వ్యక్తి గత పరిశు భ్రత అవసరమన్నారు. ఈకార్యక్రమంలో ఆదిలక్ష్మి, రేణుక, రాజేశ్వరి, ఆశ కార్యకర్తలు రెడ్డెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి మాతకు విశేష పూజలు



**బద్వేలు అర్బన్, ఆగస్టు 18 ప్రభాతవార్త :**

ప్రభాతవార్త శ్రావణ మాసం సందర్భంగా మొదటి శుక్రవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి 3, గ్రాములు బంగారు సహకరించిన 102 మంది ఉభయ దాతలకు శుక్రవారం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే,వీ సుబ్బారావు సెక్రెటరీ కోలిశెట్టి నాగరాజు మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి అభిషేకం కార్యక్రమాన్ని కనుల పండగగా వివిధ రకాల ద్రవ్యాలతో శాస్త్రవేత్తకంగా వేద పండితులు బోయలకుంట్ల సుబ్బ నరసయ్య సుబ్రహ్మణ్యంల ఆధ్వర్యంలో నిర్వహించారు, శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా తెల్లవారుజామునుండే భక్తులందరూ వాసవి మాతాను దర్శించుకుని కయా కర్పూరం సమర్పించుకుని వారి మొక్కులను తీర్చుకున్నారు, అనంతరం పలువురు ఉభయ దాతలకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జూటూరు రవికుమార్ యల్లనూరు రమణ మునగా గోవిందు శ్రీకాకుళం వెంకటసుబ్బయ్య మెంటా ప్రసాద్ సముద్రాల పుల్లయ్య మదల పల్లె సత్యం మెంట వెంకట నాగే శ్వరరావు పబ్బతి సత్యనారాయణ తోపాటు పలువురు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు, అనంతరం రాత్రి అమ్మవారికి గుడి ఉత్సవం కార్యక్రమాన్ని కనుల పండగగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు

## ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలి - ఏయస్‌పి

**రాజుపాళెం,ఆగష్టు18,ప్రభాతవార్త.**

మండల కేంద్రమైన రాజుపాళెం గ్రామంలో శనివారం జరుగనున్న గ్రామ పంచాయితి వార్డుమెంబర్ ఉపఎన్నిక సందర్భంగా శుక్రవారం ఏయస్‌పి ప్రేరణ్ కుమార్, యస్ఐ రాజగోపాల్‌లు పోలీసు సిబ్బందితొ కలిసి రూటుమార్చ్ నిర్వహించి ప్రజలకు శాంతి బద్రతలపైన ప్రజలకు నమ్మకం కల్గించి ఉపఎన్నికలలో తమ ఓటుహక్కును వినియోగించుకోనుటకు గ్రామంలో పోలీసుకవాతు నిర్వహించారు. అలాగే 9వవార్డు ఉప ఎన్నిక సందర్భంగా పోలింగ్ అధికారులు ఉప ఎన్నికలకు సర్వం చేసినట్లు ఇఓపిఆర్‌డి షాకీర్‌ఆలీఖాన్ తెలిపారు.

SRI SAI INSTITUTE OF TECHNOLOGY AND SCIENCE
RAYACHOYT - 516 270, Kadapa Dist., A.P.
(Approved by AICTE & Affiliated to JNT University, Anantapur
E-mail : principal.f7@jntua.ac.in Website: www.ssits.ac.in
ESTD:2001
EAPCET CODE : SRSR
ADMISSION NOTIFICATION FOR I B.TECH CATEGOTY-B-NRI SEATS (15 %) FOR THE ACADEMIC YEAR 2023-24
E-mail : principal.f7@jntua.ac.in Website: www.ssits.ac.in
Applications are invited for admissions into B.Tech 1st year in the following Corse Category "B" NRI Category)

| Courses | ME | ECE | CSE |
|---|---|---|---|
| INTAKE | 30 | 60 | 150 |
| NRI 'B' Cat Seats 15 % | 05 | 9 | 23 |

The admissions will be as per the orders of the Government of Andhra Pradesh and the guildelines by the competent Authority.
For further details Contact : 9100040184, 9100040190
Date : 19.08.2023 S/d Principal